నేడు జనకవనం

- ముఖ్య అతిథిగా గోరటి వెంకన్న, ఎస్.వీరయ్య, అనందచారి
- ప్రముఖ కవులు, కళాకారులు హాజరు:నాగభూషణం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి : సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సందర్భంగా బుధవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో కవులు, కళాకారులు, రచయితలతో 'జనకవనం' నిర్వహించనున్నట్లు ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాకవి, ఎమ్మెల్సీ, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహిత గోరటి వెంకన్న, హైదరాబాద్ బుక్ ఫేయిర్ అధ్యక్షులు యాకుబ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, తెలంగాణ సాహితీ ప్రధాన కార్యదర్శి ఆనందచారి హాజరవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా అథితులుగా తెలంగాణ సాహితీ అధ్యక్షులు వల్లభనేని జనార్ధన, ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింహ్మా, తెలంగాణ సాహితీ సలీమతో పాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు హాజరవుతారని పేర్కొన్నారు. జనకవనం కార్యక్రమానికి జిల్లాలోని కవులు, కళాకారులు, రచయితలు పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ ప్రభుత్వ రీన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా ప్రకటించిందన్నారు. మహిళలు సమర్థవంతుల్కైతే ఆ కుటుంబం అన్ని విధాలుగా ఎదుగుతుందన్నారు. మహిళలు చదువుకోవడం నేరం అనే రోజులలో సావిత్రిబాయి పూలే విద్యనందించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా రీపాధ్యాయులకు ప్రోత్సాహకం కల్పిస్తుందన్నారు. మహిళా రీపాధ్యాయులు సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకొని విద్యాబోధన కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ ఛైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ ఛైర్మన్ తిరుపతిరెడ్డి, ఆర్డీవో రాంమూర్తి, తహాశీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంఈవో మనీల, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) రాష్ట్ర మహాసభల జోష్





- జిల్లా వ్యాప్తంగా బహుముఖ కార్యక్రమాలు
- వివిద రూపాల్లో విస్తృత ప్రచారం
- నేడు కవులు, కళాకారుల జనకవనం
- ప్రజా పోరాటాలే మార్గం: చెరుపల్లి
- లక్ష ఇళ్లను కలిసే బృహత్తర క్యాంపెయిన్: చుక్క రాములు


నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25-28 తేదీల్లో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల జోష్ కనిపిస్తుంది. మహాసభల నిర్వహణ కోసం ఏర్పాటైన ఆహ్వాన సంఘం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. మహాసభల సందర్భంగా ప్రజల్లోకి వెళ్లేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. జిల్లా వ్యాప్తంగా బహుముఖ కార్యక్రమాలు, వివిద రూపాల్లో విస్తృత ప్రచారాలు చేస్తోంది. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై చర్చ జరిగే సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తున్నారు. సీపీఐ(ఎం) కేంద్ర, రాష్ట్ర నాయకులు, ప్రముఖ్య మార్క్సిస్టు మేథావులు వివిద కార్యక్రమాలకు హాజరవుతుండడంతో పార్టీ శ్రేణుల్లో జోష్‌ను పెంచుతోంది. ఇప్పటికే మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, కోలాట శిక్షణ, సెమినార్లు, మీట్ ది ప్రెస్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష ఇళ్లను తిరిగి ప్రజల్ని కలిసి పార్టీ మహాసభల గురించి వివరించి విరాళాలు సేకరించే బృహత్తర కార్యక్రమాన్ని చాంపియన్‌గా నిర్వహిస్తుంది.

బహుముఖ కార్యక్రమాలు

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు తొలిసారి నిర్వహించే అవకాశం కావడంతో సంగారెడ్డి జిల్లా కమిటీ చాలెంజ్‌గా తీసుకుని ఏర్పాట్లు చేస్తోంది. మహాసభల నిర్వహణకు అవసరమయ్యే ఆర్థిక వనరుల్ని సమకూర్చడంతో పాటు వివిద రూపాల్లో మహాసభల ప్రాధాన్యతను తీసుకెళ్లేందుకు బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన సంఘం నిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని జరుపుతోంది. సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, సదాశివపేట, జోగిపేట, నారాయణఖేడ్ ఏరియా కమిటీల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య సేవలందించడం గురించి విస్తృత చర్చ జరుగుతోంది. అందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల్ని పురష్కరించుకుని ఉచిత మెడికల్, రక్తదాన శిబిరాలు జరుపుతోంది. మరో పక్క వివిద అంశాల పట్ల సీపీఐ(ఎం) వైఖర్ని ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ శ్రేణుల్ని మరింత చైతన్య పర్చేందుకు దోహదపడేందుకు సెమినార్లు నిర్వహిస్తుంది. సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు, జూలకంటి రంగారెడ్డి, పాలడుగు బాస్కర్, జ్యోతి వంటి ముఖ్య నాయకులు సెమినార్లకు హాజరయ్యారు. అదే విధంగా మీడియా వర్గంలోనూ సీపీఐ(ఎం) విశిష్టతను తెలియజేయడంతో పాటు మహాసభల ప్రచారం కోసం 'మీట్ ది ప్రెస్' కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఆటా-పాటా-మాట కార్యక్రమాల ద్వారా ప్రచారం చేసేందుకు కోలాట, డప్పుల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కవులు, కళాకారులు, రచయితల్లోనూ వామపక్ష బావజాల వ్యాప్తి కోసం మహాసభల సందర్భంగా 'జనకవనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రజా కవి, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహిత గోరంటి వెంకన్న, హైదరాబాద్ బుక్ ఫేర్ అధ్యక్షులు యాకుబ్, తెలంగాణ సాహితీ నేతలు అనందచారి, వల్లభనేని జనార్ధన వంటి ప్రముఖులు హాజరుకానున్నారు. ఆహ్వాన సంఘం చైర్మన్ చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, వైస్ చైర్మన్ జె.మల్లిఖార్జున్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.అడివయ్య, కోశాధికారి బి.మల్లేశం, ఆహ్వాన సంఘం ముఖ్య నాయకులు కె.రాజయ్య, బి.రామచంద్రం, ఎ.మాణిక్, జి.సాయిలు, ఎం.నర్సింహులు, ప్రవీణ్‌కుమార్, ఎం.యాదగిరి, విద్యాసాగర్, ఎస్.రమేష్, మహిపాల్, నాగేశ్వర్‌రావు, పాండురంగారెడ్డి, బాగారెడ్డి, రాజిరెడ్డి, వాజీద్ అలీ, కృష్ణ, అశోక్, రేవంత్‌కుమార్, రమేష్ గౌడ్, మహేష్ మహాసభల ఏర్పాట్లల్లో పాల్గొంటున్నారు.

ఇంటింటికీ సీపీఐ(ఎం): చుక్క రాములు ఆహ్వాన సంఘం చైర్మన్



మహాసభల సందర్భంగా లక్ష కుటుంబాలను కలిసి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల ప్రాధాన్యతను వివరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆహ్వాన సంఘం చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు చుక్క రాములు అన్నారు. గోకుల్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 50 వేల కుటుంబాలను ఏదో ఒక రూపంలో కలిసి మహాసభల కరపత్రాలు అందజేశామన్నారు. సీపీఐ(ఎం) మహాసభల నిర్వహణతో పాటు ప్రజా పోరాటాలకు ప్రజల నుంచే విరాళాలు సేకరిస్తున్నామన్నారు. ఇప్పటికే పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్, సదాశివపేట ఏరియాలతో పాటు సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, చేర్యాల, మెదక్, రామాయంపేట, నర్సాపూర్ ప్రాంతాల్లోనూ ఇంటింటికీ ఎర్రజెండాను తీసుకెళ్లేందుకు వేలాది మంది కార్యకర్తలు క్యాంపెయిన్‌లో పాల్గొన్నారని పేర్కొన్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పార్టీ శ్రేణులంతా కష్టపడి పార్టీ ఫండ్ క్యాంపెయిన్‌లో పాల్గొంటున్నారన్నారు. మహాసభలను జయప్రదం చేసే వరకు అందరూ కష్టపడి పనిచేయాలని కోరారు.

ప్రజా పోరాటాలే మార్గం: చెరుపల్లి సీతారాములు



ప్రజల జీవితాల్లో వెలుగు నిండాలన్నా దోపిడి పోవాలన్నా ప్రజా పోరాటాలే మార్గమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మహాసభల సందర్భంగా శుక్రవారం గోకుల్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బూర్జువా పార్టీలు ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వస్తున్నాయన్నారు. పార్టీలు, జెండాలు మారడం తప్ప ప్రజల బతుకుల్లో ఏలాంటి మార్పులు రావట్లేదన్నారు. కష్టజీవులు, శ్రామికులు, కార్మికులు, రైతులు, కూలీలు, పేదల బతుకుల్లో వెలుగులు నింపేది ఒక్క ఎర్రజెండా మాత్రమేనన్నారు. రాబోయేది పోరాటాల కాలమేనన్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం ఉందన్నారు. అలాంటి పోరు గడ్డపై తొలిసారిగా పార్టీ రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కమ్యూనిస్టు యోధులు కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజల పక్షాన నిజాయితిగా పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనన్నారు. మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

రూ.44 కోట్లతో అమృత్ జలపథకం

సంగారెడ్డిలో ఇంటింటికీ మంచినీటి సరఫరా చేయడమే లక్ష్యం

- మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసమే మహిళా శక్తి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సంగారెడ్డిలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో దుకాణ సముదాయం ప్రారంభం
- రాష్ట్రంలోని మొదటి మహిళాశక్తి పెట్రోల్ పంపు ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పురపాలక శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేయాలనే సంక ల్పంతో రూ.44 కోట్లతో అమృత్ జల పథకాన్ని ప్రారంభిం చినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని చేపట్టిం దన్నారు. సంగారెడ్డిలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా షాపింగ్ కాంప్లెక్స్‌ను, స్థానిక ఎంపీ డీఓ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన, మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్రంలోనే మొట్ట మొదటి మహిళా పెట్రోల్ పంపును మెదక్ ఎంపీ రఘు నందన్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన మహిళా సమాఖ్య సభ్యు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో పథకాలు చేపట్టినప్పటికీ మహిళలు అనుకున్న స్థాయి లో ఆర్థికంగా ఎదగలేకపోతున్నారన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళ క్యాంటీన్ల ఏర్పాటు ,పెట్రోల్ పంపు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసి ంగ్ యూనిట్ల ఏర్పాటు లాంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి అమ్మాయి ఉన్నత చదువులు చదవాలన్నారు మహి ళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో 11 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘు నందన్‌రావు మాట్లాడు తూ.. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపు, మహిళా షాపింగ్ కాంప్లెక్స్ మంజూ రు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే మహిళలకు ప్రభుత్వం 50శాతం రిజర్వే షన్ కల్పించిందని.. రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ రానున్నట్లు చెప్పారు. దాంతో మహిళలు రాజకీయంగా కూడా రాణించే అవకాశం ఉందన్నారు. టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకంలో పెట్రోల్ పంపు, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటుతో మహిళా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే మహిళలకు మొట్టమొదటి పెట్రోల్‌పంపును జిల్లాలో ఏర్పాటు చేయడం హర్షణీయమని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మహిళా శక్తి కార్యక్ర మంలో భాగంగా ఈవెంట్ ప్రోగ్రాం నిర్వహణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చన్నారు. మహిళలకు శిక్షణ ఇచ్చి బ్యాంకు లింకేజీల ద్వారా లోన్ ఇవ్వడంతో మహిళలు ఎదగడానికి కృషి చేయ డం జరుగుతుందన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. షాపింగ్ కాంప్లెక్స్, పెట్రోల్ బంక్ ఏర్పాటు ద్వారా మహిళల కలలు సహకారం అయిందన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి హరీశ్‌రావు మహిళా సమాఖ్య షాపింగ్ కాంప్లెక్స్ కోసం రూ.75 లక్షలు మంజూరు చేసినట్లు, అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిన 75 లక్షలకు అదనంగా 29 లక్షలు మహిళా సమాఖ్య ద్వారా ఖర్చుచేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం గర్వించదగ్గ విషయమ న్నారు. రాష్ట్రంలోనే మొదటి పెట్రోల్ పంపు తన సంగారెడ్డి నియోజకవర్గంలో మహిళ శక్తి పథకంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మి, కార్పొరేషన్ చైర్మెన్లు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డీఆర్డీఓ జ్యోతి, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి రామ్ ఇప్పిలి, కార్పోరే షన్ చైర్మెన్లు, సీడీసీ చైర్మెన్‌లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి నవతెలంగాణ



నవతెలంగాణ-మునిపల్లి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తున్నదని మునిపల్లి వైద్యాధికారులు రవి, సంధ్యారాణి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి నవతెలంగాణ కృషి చేస్తున్నద న్నారు. ' ప్రజాశక్తిగా వెలిసి నవతరానికి నవతెలంగాణగా అవతరించిది నవతెలంగాణ' దినపత్రిక అని లింగంపల్లి గురుకుల ప్రిన్సిపల్ సురభి చైతన్య అన్నారు. లింగంపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో నూతన సంవత్సర క్యాలెం డర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తిగా ప్రజలకు శక్తిని అందించి న పత్రిక, నేడు నవ తెలంగాణగా వెలసి నవతరానికి ముం దు చూపుగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీసుకెళుతున్నదన్నారు.

ఐఐఐడీ వేడుకల్లో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యాం స్థలు తమ అసాధారణ ప్రతిభను, సృజనాత్మకతను సగర్వంగా ప్రదర్శించి పలువురు మన్ననలను అందుకు న్నారు. ప్రఖ్యాత డిజైనర్ గీత బాలకృష్ణన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు నిపుణులు ఉత్సాప ాంగా పాల్గొని, హైదరాబాద్ లోని డిజైన్ కమ్యూనిటీ ఐక్యత ను చాటిచెప్పారు.గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా, అధ్యాపకులు అభిషేక్ కుమార్ సింగ్, స్నిగ్ధా రాయ్‌లతో పాటు విద్యార్థులు అనుశ్రీ కల కుంట్ల, భవ్యరెడ్డి, సూర్యకుమారి తదితరులు ప్రాతినిధ్యం వహించారు. ప్రాథమిక దశలోనే అత్యంత ప్రతిభ కనబ రిచిన భవ్యరెడ్డి, స్నిగ్ధ రాయ్ బృందం, ప్రతిష్టాత్మక తుది పోటీకి చేరుకుని మొదటి బహుమతిని కైవసం చేసుకు న్నారు. విజేతలుగా ట్రోఫీతో పాటు పది వేల రూపాయల నగదు పురస్కారాన్ని వారు అందుకున్నారు. ఐఐఐడీ వ్యవసా పక దినోత్సవం ఇంటీరియర్ డిజైన్ కమ్యూనిటీలోని అసాధారణమైన ప్రతిభకు నిదర్శనంగా నిలవడమే గాక, గీతం యొక్క విజయాలు ప్రముఖంగా నిలిపాయి. ఇందులో పాల్గొన్న వారందరూ ప్రదర్శిం చిన అంకితభావం, సృజనా త్మకత, ఆవిష్కరణలు, ఇంటీరియర్ డిజైన్‌లో స్నేహం, శ్రేష్ఠత స్ఫూర్తిని పెంపొందించాయి.ఈ కార్యక్ర మం గీతం, విస్తృత డిజైన్ కమ్యూనిటీ మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేయడమే గాక, ఇంటీరియర్ డిజైన్ విద్యలో సృజ నాత్మకత, శ్రేష్ఠతను పెంపొందించడంలో విశ్వవిద్యాల య తిరుగులేని నిబద్ధతను చాటి చెబుతోంది.

క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరొందాలి



నవతెలంగాణ-జహీరాబాద్ : క్రికెట్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరొందడమే లక్ష్యంగా ఖిజర్ యఫై ముందుకు వెళ్లడం అభినందనీయమని ఆహ్వాన కమిటీ చైర్మెన్ రాములు నేత అన్నారు. స్థానిక బాగారెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరును క్రికెట్ రంగంలో రాణించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఖిజర్ యాఫై గోల్డ్ కప్ ఈనెల 5 నుంచి 14 వరకు జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ విన్నర్‌కు మొదటి బహుమ తిగా 6 లక్షల 11వేల 111, రన్నర్‌కు 3 లక్షల 55 వేల 555 నగదుతో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు తెలిపా రు. జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడిన ఆటగా ళ్లలో జహీరాబాద్‌లో ఆడించేందుకే ఇంతపెద్ద మొత్తంలో ప్రైజ్ మనీని పెట్టినట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 టీంలు పాల్గొంటున్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, బీహార్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర, విదర్భ రాష్ట్రాల తమిళనాడు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వస్తారన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే టీము లకు ఖిజర్ యఫై అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. రేపు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఖిజర్‌యఫై టోర్నీని ప్రారంభిస్తారన్నారు. అనంతరం మొహమ్మద్ జుబేర్ మాట్లా డుతూ.. క్రికెట్ టోర్నీ పోటీలకు టోర్నీ స్టాండింగ్ కమిటీ అధ్యక్షులుగా పబ్బతి సంతోష్ కుమార్ గుప్త, ఉపాధ్యక్షు లుగా పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తట్టు నారా యణ, ఆహ్వాన కమిటీ అధ్యక్షులుగా పి. రాములు నేత, ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ జాంగిర్ ఖురేషి, కండె ం నర్సింలు, కార్యదర్శిగా మోతీరాం రాథోడ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా శాంతి నగర్, ఉమర్ అహేమద్ కోహిర్, వై.తులసిదాస్ గుప్తా, సభ్యులు జ్యోతి పండాల్, ఎంపీటీసీ ఎస్.సంపత్‌కుమార్, శివమూర్తి స్వామి, మొహమ్మద్ జుబేర్, టోర్నీ మీడియా ఇంచార్జ్ గ సయ్యద్ మహబూబ్ అలీలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమి టీ చైర్మెన్ రాములు నేత, తహ యఫై, టోర్నీ నిర్వాహక కమి టీ అధ్యక్షుడు పబ్బతి సంతోష్ గుప్త, తులసి దాస్ గుప్త, మొహమ్మద్ జుబేర్, షేక్ మహెబూబ్, మొహమ్మద్ మొయి జుద్దీన్ లష్కరి, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహబూబ్ అలీ, టోర్నీ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, ఖాజా పటేల్, మొహమ్మద్ మాక్సుద్, మొహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలి

- సొసైటీ పేరుతో నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి
- తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కు ముత్తంగి గ్రామస్తుల వినతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ముత్తంగి గ్రామంలో కొందరు వ్యక్తులు సొసైటీ పేరుతో చేపట్టిన నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని గ్రామ స్తులు డిమాండ్ చేశారు. సొసైటీ పేరుతో నిర్మించిన అక్రమ కట్టడాన్ని తొలగించాలంటూ శుక్రవారం సదరు గ్రామస్తులు రాజేష్, దత్తు, సాయి, సురేష్‌లతో పాటు గ్రామస్తులు తెల్లాప ూర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ముత్తంగి గ్రామ పరిధిలోని గాయత్రి నగర్ కాలనీలో 296లో గల కాలి స్థలంలో కొంతమంది వ్యక్తులు సొసైటీ పేరుతో అక్రమ ంగా షెడ్డును నిర్మించడం జరిగిందన్నారు. గ్రామ పంచా యతీ నుంచి గాని, మున్సిపాలిటీ నుంచి గానీ ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా నిర్మించారన్నారు. కొందరు వ్యక్తులు సొసైటీ పేరుతో ఈ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పంది ంచి వెంటనే అక్రమ నిర్మాణాన్ని తొలగించడంతోపాటు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్, నందు, ప్రవీణ్, కుమార్, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి

బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-అక్కన్నపేట

స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలని, ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శుక్రవారం అక్కన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని నేతలంతా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండలని, రిజర్వేషన్లు ఏం వచ్చిన అందరూ ఐక్యంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్, ఆరోగ్యశ్రీ 5నుంచి10 లక్షలకు చేశామన్నారు. 55వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. గురుకులాల్లో డైట్ చార్జీలు పెంచిందని, సన్న వడ్లకి రూ:500 బోనస్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి సుదేష్ణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్స్ బుర్ర ప్రభాకర్, కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, మార్కెట్ డైరెక్టర్స్ బైకని శ్రీనివాస్, త్రిమూర్తి, రవి, పంగ రాకేష్, మంద పర్శరాము, తదితరులు, పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

ఆర్డిఓ ఆఫీస్‌ను ముట్టడించిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మిక ులు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. రెండు నుంచి ఐదు నెలల వరకు జీతాలు రాకుంటే కార్మికులు బతికేది ఎట్లానో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేసి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అరకొరగా విడుదలవుతున్న నిధులను కూడా పంచాయితీ అధికారులు ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు తప్పా.. వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వెంటనే వేతనాలు చెల్లించకపోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆర్డిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య, నాల్కల్, మొగుడంపల్లి, జహీరాబాద్ ఝరాసంఘం రాయకోడ్ మండలాల నాయకులు కిష్టయ్య రాజు రాబర్ట్ రాములు కమలమ్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే బండల మల్లన్న జాతర

- రెండ్రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు
- రూ.50 లక్షలతో రమణీయ క్షేత్రంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే
- జాతరకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి
- మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు పట్టణ పరిధిలోని బండలగూడ, ఆల్విన్ కాలనీ లో వెలసిన బండల మల్లన్న శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేత మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. వందల ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రూ.50 లక్షలు వెచ్చించి జీర్ణోద్ధారణ గావించారు. ఆలయ ప్రాంగ ణాన్ని విస్తరించడంతో పాటు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గత ఏడేం డ్లుగా ప్రతీయేడు జనవరి మొదటి వారంలో రెండ్రోజు లపాటు జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తెలిపారు. ఈనెల 4, 5 తేదీల్లో జాతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాభివృద్ధికి అన్నివిధాలుగా సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతరకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకోవాలని కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల కు శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ సమేత మల్లికా ర్జున స్వామి కళ్యాణం, అనంతరం అగ్ని గుండాలు, బోనాలు, అన్నదానం ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
శనివారం | 04 జనవరి 2025 | www.navatelangana.com

దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోండి

పొల్యూషన్ అధికారులకు మై హెూమ్ నాయకుల వినతి

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని మై హెూమ్ అంకుర మరియు త్రిదశ ప్రాంతాల్లో వెదజల్లుతున్న దుర్వాసన వల్ల నిత్యం ప్రజలు అనారోగ్యం, తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని పొల్యూషన్ అధికారులకు కాలనీ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ మల్లేపల్లి బుచ్చి రెడ్డి, మై హెూమ్ అంకుర అధ్యక్షులు శ్రీధర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మై హెూమ్ అంకుర, త్రిదశ ప్రాంతాల్లో కాలుష్యం వల్ల దుర్వాసన వెదజల్లి నిత్యం ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే పొల్యూషన్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.

రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తూ.చా తప్పకుండా పాటించాలని పటాన్‌చెరు ఎంవీఐ విజయ్‌రావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు ఎంవీఐ కార్యాలయంలో రోడ్డు భద్రతపై ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలను నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి నడపడం, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ వాహనాలను నడిపి ఇతరులకు ఇబ్బందులు, ప్రమాదాలు కలగజేయొద్దన్నారు. నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ గౌతమ్, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న రేజింతల్ జాతర

నవతెలంగాణ-న్యాల్ కల్





రేజింతల్ స్వయంభూ సిద్ధివినాయక ఆలయ 225వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజున జాతరకు వివిధ రాష్ట్రాల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా మహాయాగశాలలో 60 యజ్ఞ గుండాల్లో వందల సంఖ్యలో దంపతులు యజ్ఞ హెూమ పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి అల్లాడి నరసింహులు, ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, అన్నదాన సౌకర్యం కల్పించారు. జాతరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు.

ఆలయాన్ని సందర్శించిన కర్ణాటక మంత్రి, బీదర్ ఎంపీ, ప్రముఖులు

రేజింతల్ ఆలయ ఉత్సవాల్లో కర్ణాటక మంత్రి ఈశ్వర్ కండ్రే, బీదర్ ఎంపీ సాగర్ సెట్కర్, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి చంద్రశేఖర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అభిషేకం హారతి సమర్పించి భగవంతుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులుచంద్రప్ప, జగనాథ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జీవన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, మామిడ్గి సంజీవరెడ్డి, తదితరులున్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతిని కలెక్టర్ కార్యా లయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు కే అశోక్, కార్యదర్శులు కాశీనాథ్, నరేష్ హరి సింగ్, మండల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో



నవతెలంగాణ-సంగారెడ్డి

టీపీటీఎఫ్-2025 సంగారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్లు మాట్లాడుతూ.. ఈ కొత్త సంవత్సరంలో విద్యాభివృద్ధికి పాటుపడాలని, ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరగా, ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి వెంకటేశం, కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ శంకర్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, రాజారెడ్డి, భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్, విజయ్ భాస్కర్, మర్రి ప్రశాంతి, మల్లికార్జున్, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని బడంపేటలో గల రాచన్న ఆలయ హుండీ కానుకల లెక్కింపును శుక్రవారం చేపట్టారు. 28-06-2024 నుండి 03-01-2025 వరకు మొత్తం ఆదాయం రూ.6,62,033 రూపాయలు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయశాఖ సూపరింటెండెంట్ శివరాజ్ ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప, ఆలయ కమిటీ సభ్యులు దయానంద్ పటేల్, శ్రీపాల్, నాగేష్, ప్రభాకర్, రమేష్, గ్రామ పెద్దలు ప్రతాప్ రెడ్డి, రాచన్న, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కాకతీయనగర్‌లో పార్క్ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లోని కాకతీయనగర్ కాలనీ సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో థీమ్ పార్కు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈతో కలిసి కాకతీయనగర్‌లో శుక్రవారం పర్యటించారు. బస్తీ దర్శన్‌లో భాగంగా కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిగావొస్తున్నాయన్నారు. అలాగే సీసీ రోడ్డు నిర్మాణాన్ని సైతం చేపట్టాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరారు. త్వరలో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని ఈ సందర్భంగా అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ పైంల్, కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్ నాయకులు సీఎం మల్లేష్, నరేంద్ర బాబు, సంజీవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రాములు, రమేష్, బసవరాజ్, వెంకట్ రావు, ఎమ్ఎస్ రెడ్డి, సత్యం, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. పి .రమేష్ అధ్యక్షతన వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు సృజనాత్మకతను, ఆలోచన శక్తిని పెంపొందించడంలో భాగంగా డివిజన్ స్థాయిలో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ద్వితీయ స్థానంలో జోగిపేట ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల, తృతీయ స్థానంలో టేక్మాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలి చారు. వీరికి జోగిపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్. తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రజిత, అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తుకారాంలు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశా రు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.సంధ్యా, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లుగా డాక్టర్ జి.పండరి, సిహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ష్యు స్కూల్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలవాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అడ్వకేట్ లక్ష్మీ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్‌వ జానిటరింగ్ మెంబర్ దుర్గ ప్రసాద్, ఆర్గనైజ్ సెక్రెటరీ పవన్ పోతురాజు, కరస్పాండెంట్ మంజుల, మాట్లాడుతూ.. భారతదేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా సావిత్రి బాయి పూలే అని అన్నారు. ఆనాడు భారత దేశంలో స్త్రీలకు చదువు నిరాకరించినప్పుడు మహనీయులు జ్యోతి రావు పూలే మొట్టమొదట తాను చదువు నేర్చుకుని తన భార్యకు చదువు నేర్పి సమాజంలో ఉన్న స్త్రీలందరికీ చదువు నేర్పడానికి ఆదర్శం అయ్యారన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి రోజును తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా జరపాలని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అక్షిత, వైస్ ప్రినిపిపాల్ మంజుల ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ సంచుల, నాయకులు శ్రీకాంత్, మునిపల్లి మొగులయ్య, రాజు, విద్యార్థులు, వివిధ నాయకులు పాల్గొన్నారు

జడ్పీహెచ్ఎస్ కల్పగూర్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ.. సంఘసంస్కర్త, అసమానతల మీద పోరాడిన గొప్ప మహిళ యోధురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నేటి యువత ఆమె స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి,మహిళ ఉపాధ్యాయులు వీణ కుమారి, శైలజ, కౌర్, ఆఫీస్ సిబ్బంది రాహుల్, ప్రవీణ్, హమీద బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సామాజిక హక్కులు, మహిళా అభ్యుదయం, మహిళల విద్య కోసం కృషి చేసిన సంఘ సంస్కర్తగా, తొలి మహిళ ఉపాధ్యాయు రాలుగా సావిత్రిబాయి పూలే దేశచరిత్రలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, కోశాధికారి తిమ్మాగాళ్ల ప్రమీల, సహా కార్యదర్శిపాండురంగం, కార్యవర్గ సభ్యులు రాజు, నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. ఆమె 'లిగో గేట్ ఎడ్యుకేషన్‌లి' కవిత ద్వారా అణగారిన వర్గాలకు విద్యాభ్యాసం గొప్పతనాన్ని వివరిస్తూ ప్రోత్సహిం చిందన్నారు. ఆమె సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రజా ప్రభుత్వం.. ఆమె జయంతి అయిన జనవరి 3వ తేదీని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయు లందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జోగిపేట : సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ బ్యాక్వర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోగిపేటలోని కృష్ణవేణి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, జోగిపేట డివిజన్ టీఎస్ ఎస్పీడీసీఎల్ డీఈ శ్రీనివాసులు మాట్లాడుతూ.. భారత దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత, త్యాగశీలి, సమాజ సేవకురాలు, అణగారిన వర్గాల అభివృద్ధి కొరకు కృషిచేసిన సావిత్రిబాయి పూలేను భవిష్యత్ తరాల వారుకచ్చితంగా గుర్తుం చుకోవాలన్నారు. సమా సమాజ స్థాపన కోసం ఆమె ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ శ్రీనివాస్, ఏవో నాగరాజు, వెల్ఫేర్ అసోసియేషన్ జోగిపేట డివిజన్ అధ్యక్షులు జనార్దన్, ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారి నాగరాజు, కోశాధికారి శోభారాణి, జేఏ వో మాధవి, ప్రిన్సిపల్ సలేహ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళ ఉపాధ్యా యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం నరేష్, పిఆర్టియు మండల అధ్యక్షులు నరోత్తం, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శులు డాక్టర్ కె .అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, కోశాధికారి జి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక హనుమాన్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ డిబి. నాగభూషణం, నాయకులు చాపల వెంక

హత్నూర : మండలంలోని గుండ్లమాచ్నూర్‌లో అంబేద్కర్ భవనంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనికుల రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. అక్షరాలు తెలియని కుటుంబంలో పుట్టి.. చదువుకునేందుకు మనుధర్మశాస్త్రాన్ని తిప్పికొట్టిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర విద్యను అభ్యసించి, మహిళల కోసం పాఠశాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. ఎంతోమందికి విద్యను నేర్పించి.. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగేష్, మిలింద్,సాయి,జైపాల్, లోకేష్, శివశంకర్‌తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళలకు విద్యను అందించడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, మహేష్, నిలోపత్తి రెడ్డి ,సుజాత, సంతోషి, మంజుల, కే విజయలక్ష్మి, లలిత, ఎస్ విజయలక్ష్మి, పావని, నిఖిత, షాజియా సుల్తానా విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలోని బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు అట్టడుగు వర్గాల్లో జన్మించినా.. బలహీనవర్గాల వారి చదువుకోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజూరి మాట్లాడుతూ.. మహిళలహక్కుల కోసం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆకాశంలో సగభాగం మహిళలు ఉన్నారని అన్నిట్లో సమానమైన అవకాశాలు ఇవ్వాలన్నారు. చట్టసభల్లో, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో సమాన వాట కోసం పనిచేయాలని న్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ, తదితర టీచర్లు పాల్గొన్నారు.

మునిపల్లి : సావిత్రీ బాయి పూలే జయంతిని ప్రభుత్వ కార్యాయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆడవారికి విద్యను పంచేందుకు, ఆడవారి స్థితిగతులు మార్చేందుకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేసిందన్నారు. అనంతరం కవిత, సాజన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల బుదేరాలో ఎంపీసీ ఫస్టియర్ సుధాకర్ సీఎం కప్‌కు పవర్ లిఫ్టింగ్‌లో ఎంపికై రాష్ట్రస్థాయిలో 8వ స్థానం సంపాదించినందుకు కళాశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసక బృందం సుధాకర్, మారుతి, అబ్బయ్య, ఉదయ్, సంజయ్, జి రమేష్, ఎస్ రవికుమార్, సిహెచ్ రవి, లైబ్రేరియన్ మన్నె రమేష్, సాయిబాబా, రాచన్న, జూనియర్ అసిస్టెంట్ హితేందర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులయిన మధురిమ, కవిత, అరుణ కుమారి, బుష్రా లని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా పూలమాలతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల లింగంపల్లిలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురభి చైతన్య మాట్లాడుతూ.. సావిత్రి బాయి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.

గుమ్మడిదల : కానుకుంట జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నీరజ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు నివాళ్లర్పించారు.

























సావిత్రిబాయి పూలే వేషధారణలో చిన్నారి..

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణంలోని అంగన్వాడీ సెంటర్‌లో ఓ చిన్నారి వేషధారణ అందరిని ఆకట్టుకున్నది. సావిత్రి బాయి పూలే వేషదారణలో ఆ చిన్నారి ప్రత్యేకంగా కనిపించింది.

నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్'

జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-ఝరాసంగం



నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని అందులో భాగంగానే శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్ ఆదేశానుసారం ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలేపల్లి తండా గ్రామపంచాయతీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్టు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సరైన ధ్రువ పత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 12 బైకులను, ఒక ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటికి సంబంధించిన వాహన దారులు సరైన పత్రాలు చూపించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలిపారు. నిషేధిత గంజాయి రవాణా గానీ, నిల్వగాని చేయొద్దన్నారు. ఒకవేళ చేస్తే అలాంటి వారిపై కేసులు పెట్టడమే కాకుండా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రభుత్వ పరంగా వారికి ఎలాంటి లబ్ధి చేకూరకుండా చర్యలు తీసుకుంటారన్నారు. గ్రామాల్లో యువత సాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు.గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు, స్థానిక ఎస్సై నరేష్, ఎస్సైలు రాజేందర్ రెడ్డి, నారాయణ, రాజశేఖర్, ప్రసాద్ రావు, ఏఎస్ఐలు గంగయ్య, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరమై ముందుకు సాగుతున్న నవతెలంగాణ





నవతెలంగాణ-కంది

అనుదినం జనస్వరమై.. వాస్తవాలను ప్రజలకు, ప్రభుత్వాలకు దృష్టికి తీసుకెళ్లడానికి నవతెలంగాణ దినపత్రిక ఎల్లప్పుడూ ముందుంటుందని తహసీల్దార్ విజయలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో నవతెలంగాణ దినపత్రిక-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాయబ్ తహసిల్దార్ మల్లేశ్‌తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దిన పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటాయన్నారు. వాస్తవాలను ప్రజలకు అందించడంలో నవతెలంగాణ కృషి గొప్పదన్నారు. మండలంలోని ఎద్దుమైలారం మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ఇంద్రకరణ్ ఎస్ఐ విజయకుమార్ మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ దినపత్రిక నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కంది మండల రిపోర్టర్ బి.ఎల్లయ్య, ఏడీవీటి ఇన్‌ఛార్జి ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం ప్రాంతంలో నేడు(శనివారం) పలు ప్రాంతాల్లో మెయింటెనెన్స్ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పాత రామచంద్రాపురం, శ్రీనివాస్ నగర్ కాలనీ, దర్గా, గార్డెన్ ఏరియా, సండే మార్కెట్, సంగీత థియేటర్ ఐదుగుళ్ల ప్రాంతం, బొంబాయి కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రి మరియు రామచంద్రారెడ్డి నగర్, నాగులమ్మ గుడి, స్నేహ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్, ఎస్ ఎస్ వన్ అండ్ టు, జిహెచ్ఎంసి ఏరియా బీడీఎల్ క్వార్టర్స్ అండ్ అపార్ట్మెంట్స్, ఎల్ ఐ జి, హెచ్ ఐ జి, మ్యాక్స్ సొసైటీ, ఎంఆర్ఎఫ్ కాలనీ, యాన్సిలరి ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. కాబట్టి వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకొని సహకరించాలని కోరారు.

శ్రీ వాగ్దేవి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యాసంస్థల కరెస్పాండెంట్ అంబవరం ఉదయ్ భాస్కర్‌రెడ్డి పాఠశాల మహిళా ఉపాధ్యాయలతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పులిమామిడి రాజుకు ఆహ్వాన కరపత్రిక అందతజేత

నవతెలంగాణ-సదాశివపేట

వెంకటాపూర్‌లోని శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రానికి సంబంధించి ముక్కోటి ఏకాదశి శుభ ఆహ్వాన కరపత్రికను కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజుకు ఆలయ కమిటీ వారు శుక్రవారం అందజేశారు. ఈనెల పదో తారీఖున వేడుకలు ఉంటాయని వారు తెలిపారు. అలాగే 12న ఉదయం 11 గంటలకు గోదా రంగనాథ కళ్యాణోత్సవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు రూ. 1,116 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, గౌరవ అధ్యక్షులు సుధాకర్ గుప్తా, జగదీశ్వర్ పంతులు, సహాయ కార్యదర్శి బల్‌రామ్ శ్రీనివాస్, కోశాధికారి షోలాపురం రాజు, సోమ శంకర్, తాలెల్మ రాము తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT THE OF HON BLE 4th Addl. DIST JUDGE JUDGE AT SANGAREDDY

AS. No 123. OF 2018

Between:
Srinivas
appellants
AND
Veershetty &others
respondents

To
Smt.Nagamma W/o Anjanna age 55 years,occ.Agrl. R/o Yelgoi(v), Mandal.Jharasangam, dist. Sangareddy. Madam,
(Respondent No.11)

Please take notice that the appellant has filed the above appeal against you and others challenging the judgment and decree passed by the Hon'ble senior civil judge at Zahirabad, which was filed by the appellant for declaration and recovery of possession in respect of land in Sy.No.170/EE Ac.1-20gts, Sy.No. 173/EE Ac.0-24gts, Sy.No.194/EE Ac.1-12gts,Sy.No.200/EE Ac.2-19gts, Sy.No.3111/EE Ac.1-28gts, all are situated at Yelgoi (v), Mandal. Jharasangam, the above case is posted for your appearance on 7-1-2025.

Therefore I hereby request you to appear before the Hon'ble court on the 7-1-2025 at 10-30 A.M. in person or through an advocate duly instructed by you, failing which the matter will be heard Exparte in your absence.

//by order of the court//
Vittal Reddy
Advocate, Sangareddy
Cell.No.9440362798.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SANGA REDDY

S.O.P. NO. 19 OF 2024

Between:
1. KandukuriAnandBabuand 2 others
... Petitioners
AND
1. The Manager,Andhra Pradesh Grameena Vikas Bank Patancheru Branch, Patancheru& another
... Respondents

To,
R2. Whomsoever it may concern,

Take notice that the petitioners filed the Succession OP No. 19 of 2024 on the file of Hon' bleprlSenior Civil Judge at Sangareddy for SUCCESSION CERTIFICATE in favour of the petitioners empowering withdraw theGold pledged by the deceased, KandukuriSunithavide Loan Account No. 73198266053, 73198266326, 73204446962 with the Respondent No.1(Andhra Pradesh GrameenaVikas Bank, PatancheruBranch) to Petitioners, if any person/s have any objection/s, interest or any claim are hereby informed to appear before this Hon'ble court on 28-01-2025 at 10:30 AM., either in person or through an advocate failing which the matter will be decided on the material available on record.

// BY ORDER OF THE COURT//
P. ANIL KUMAR,
R.VEERENDAR REDDY,
Advocates
5-24, SUNIL COMPLEX,
CHANDANAGAR, HYD-50.
Cell: 9848385842

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ





నవతెలంగాణ-నిజాంపేట

మండల తహశీల్దార్ సురేష్ కుమార్ శుక్రవారం నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వాలకు అధికారులకు అనుసంధానంగా నిలుస్తాయన్నారు. నవ తెలంగాణ పత్రిక సామాజిక సమస్యలను గుర్తించి వెలుగులోకి తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమాద్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ శివ, నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ శ్వేత, రికార్డ్ అసిస్టెంట్ రమణ, రాజలింగం, నవతెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, వీఆర్ఏ సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-టేక్మాల్



ప్రజల పక్షాన నిలబడి పేదల కోసం రాసే పత్రిక నవ తెలంగాణ అని టేక్మాల్ తహశీల్దార్ తులసి రామ్ అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో "నవ తెలంగాణ 2025" సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'నవ తెలంగాణ' పత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షాన ఉండి వారి గొంతుకై ప్రశ్నిస్తుందన్నారు. కార్మికులు కర్షకులు పేద బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం నిరంతరం ప్రయత్నం చేస్తూ తన వంతు కృషి చేస్తున్న పత్రిక 'నవ తెలంగాణ' అన్నారు. డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్. సాయిలు. నర్సింలు. మల్లయ్య. నరసింహారెడ్డి. సత్యనారాయణ, నవతెలంగాణ విలేకరి బాలయ్య. తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

సెంటర్లను అప్ గ్రేడ్ చేసిన గాని వేతనం పాతదేనా....?



సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-శివ్వంపేట :

మిని అంగన్వాడీలను ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసినాగాని అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం పాత వేతనం అందించడమేంటని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మండిపడ్డారు. శివ్వంపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మినీ ఆగన్వాడీలలో టీచర్ల పని ఒత్తిడి అంతా ఇంతా కాదని, అంగన్వాడి కేంద్రాలలో వంటపని చేస్తారని, పిల్లల బాగోగులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిస్తారని, సెక్టర్ సమావేశాలకు హాజరై వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ రికార్డులు కూడ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అనేక పనులతో ఒత్తిడి ఎదుర్కొంటున్న మినీ ఆగన్వాడీలో హెల్పర్ లేకపోవడంతో పనులన్నీ మినీ టీచర్లు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన మండిపడ్డారు. టీచర్లకు వేతనాలు లేక, అద్దె బిల్లులు విడుదల రాక అప్పులు తెచ్చి స్వంత ఖర్చులతో అంగన్వాడీలను నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మినీ అంగన్వాడీలను మెయిన్ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసి నెలకు రూ.7,800ల వేతనాన్ని రూ.13,650 లకు పెంచిందని, కానీ పెరిగిన వేతనం గత జనవరి, ఫిబ్రవరి, జూన్ నెలలో మాత్రమే ఇచ్చి మిగితా నెలల నుంచి మాత్రం పాత వేతనమే అందిస్తోందన్నారు. అంగన్వాడీ భవనాల అద్దె రాకపోవడంతో యజమానులకు స్వంత డబ్బులు చెల్లిస్తూ కాలం వెలదీస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ విరమణ ప్రయోజనాలతో పాటు వేతనాలను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు డబుల్ గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, అద్దె సెంటర్ల ధరలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఈవెంట్స్ బిల్లులు ఆన్‌లైన్ పెండింగ్ బిల్లులు, 2017 నుంచి బకాయి ఉన్న టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్‌లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవిలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వ సెలవులు ప్రకటించాలని ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండో పిఆర్సి ప్రకారం 5% ఐఆర్ వర్తింపజేస్తూ పేస్కేల్ కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలోని హామీల ప్రకారం అంగన్వాడీ టీచర్ హెల్పర్స్‌కు రూ.18 వేలకు వేతనాలు వెంటనే పెంచాలని, పిఎఫ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కి రెండు లక్షలు, హెల్పర్‌కు లక్ష రూపాయలు, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను జారీ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

గోనె సంచులు తీసేవారు లేరు

ఎండకు ఎండుతున్నవి - వానకు నానుతున్నవి
లెక్క చూపని వడ్ల కొనుగోలు నిర్వాహకులు
అధికారుల నిర్లక్ష్యమే అంటున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయాలన్న ఉద్దేశంతో గోనే సంచులను కొనుగోలు సెంటర్లకు అందజేశారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో దాదాపు 8 ఘట్టాల వరకు గోనే సంచులు ఉన్నాయి. ఒక్క ఘట్టాలో 500 సంచులు ఉంటాయని మొత్తం 4000 సంచులు ఉన్నవి. అవి ఎండకు ఎండుతున్నవి, వానకు నానుతున్నాయని, వాటిని తీసే నాధుడే కరువయ్యారని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. 4000 బస్తాల విలువ దాదాపు రూ. 2 లక్షలు ప్రభుత్వానికి నష్టం. అధికారుల నిర్లక్ష్యమా? వడ్ల కొనుగోలు నిర్వాహకుల నిర్లక్ష్యమా? తెలియడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బ్రాహ్మణపల్లి చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఇటికల అంజమ్మ అలియాస్ చాకలి అంజమ్మ (66) అర్ధరాత్రి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు. గురువారం రాత్రి కుటుంబ కలహాలతో ఎవరికి చెప్పకుండా అర్ధరాత్రి సమయంలో ఇంటి నుంచి వెళ్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం అటుగా వెళుతున్న కొంతమంది స్థానికులు గమనించి చెరువు నీటిపై తేలి ఆడుతున్న శవాన్ని చూసి గ్రామస్తులకు, పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని చెరువు నీటిలో నుంచి బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలు అంజమ్మ కుమారుడు మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.శివానందం తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులో వివిధ సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ పలు వార్డులలో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె వార్డులో కలియ తిరుగుతూ ప్రజలతో ముచ్చటిస్తూ,వివిధ సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ప్రధానంగా చెట్లు వేపుగా పెరిగి విద్యుత్ తీగలకు తగిలి, షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్నందున అలాంటి చెట్టు కొమ్మలను తీసివేయాలని ఎలక్ట్రిసిటీ ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిన్న భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, ఎలక్ట్రిసిటీ ఏఈ, పూల షరీఫ్, ఖలీమ్, ఇలియాస్, బొంది సిద్ధిరాములు గౌడ్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గౌడ జనహక్కుల పోరాట సమితి అధ్యక్షులుగా ప్రవీణ్ గౌడ్





నవతెలంగాణ-పాపన్నపేట

గౌడజన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా పాపన్నపేటకు చెందిన క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కుర్తివాడ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహేష్ గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గాగౌడ్ సమక్షంలో శుక్రవారం పాపన్నపేట మండల గౌడజన హక్కుల పోరాట సమితి నూతన కమిటిని నియమించారు. మండల కమిటి అధ్యక్షులు క్యాసగల్ల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహెశ్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లంపేటకు చెందిన మచ్చేందర్ గౌడ్, కార్యదర్శి సాయి బాబా గౌడ్, కోషాధి కారి దున్న సాయి ప్రశాంత్ గౌడ్‌లు నియామకమయ్యారు....

వేతనాలు రాక పంచాయతీ కార్మికుల బిక్షాటన

- పూట గడవక పస్తులుండాల్సిన పరిస్థితులొచ్చాయి

నవతెలంగాణ-శివ్వంపేట

ప్రభుత్వ మొండి వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ బిక్షాటన చేసిన ఘటన మండలంలోని పిల్లుట్ల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇంటి పనులెన్ని ఉన్నా వాటిని వదిలిపెట్టి, తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి, నిత్యం ప్రజారోగ్యం కోసం పాటు పడుతూ చాలీ చాలని జీతాలతో గ్రామాలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. దీంతో కుటుంబ అవసరాలకు అప్పులు ఎక్కువై, తమ పిల్లలతో కలిసి ఒక్కో పూట పస్తులుండాల్సిన పరిస్థితులొచ్చాయని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమతో పారిశుధ్య పనులు చేయించుకుంటుందే తప్ప వేతనాలు అందించడంలో మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని గ్రామపంచాయతీ కార్మికులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఈరన్ నర్సిములు, రెడ్డిపల్లి దుర్గమ్మ, కర్రె దుర్గమ్మ, మోనెగారి మైసయ్య పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-పాపన్నపేట : నవ తెలంగాణ క్యాలెండర్‌ను ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక ప్రజల పక్షాన ఉంటూ నిజాన్ని నిర్భయంగా రాస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్తివాడ మాజీ సర్పంచ్ రామాగౌడ్, ఏఎస్ఐ సంగన్న, నాయకులు పోతాగౌడ్, మల్లేష్, దుర్గయ్య శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల 4వ మహాసభలను విజయవంతం చేయాలి

4, 5న రాష్ట్ర మహాసభల నిర్వహణ
ఎస్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎస్.స్వామి



నవతెలంగాణ-తూప్రాన్ : జనవరి 4, 5 తేదీల్లో టిజియూసిఐటియు రాష్ట్రస్థాయి నాలుగవ మహాసభలను రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్పీడీసీఎల్ కంపెనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎస్.స్వామి కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి మహాసభలను అన్ని విభాగాల్లో పని చేసే విద్యుత్ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ రాష్ట్ర మహాసభలలో కార్మికుల సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. 2022 విద్యుత్ అమెండ్ మెంట్ బిల్లు, విద్యుత్ ప్రైవేటీకరణ వంటి తదితర అంశాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభలలో విద్యుత్ కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తూనే భవిష్యత్తులో వాటిని సాధించుకునే విధంగా పోరాటం చేస్తూనే భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర మహాసభలలో విద్యుత్ కార్మికులు అందరూ ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి





నవతెలంగాణ-మనోహరాబాద్

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మనోహరాబాద్ మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాళ్ళకల్లో ప్రధానోపాధ్యాయులు నర్సింగం ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు. అనంతరము విద్యార్థిని విద్యార్థులు సావిత్రిబాయి పూలే గొప్పదనాన్ని కొనియాడారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపినారు. నిరక్షరాస్యత నిర్మూలన, అంటరానితనం, మహిళలకు విద్య మొదలైన సాంఘిక సంస్కరణలు అనేకంగా తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్వరూప, స్టెల్లా, స్వరూప రాణి, మమత, గీత , సుజాత, రత్నశ్రీ, కవిత, మాలతి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు. విద్యార్థిని, విద్యార్థులు సావిత్రిబాయి పూలే గురించి మాట్లాడినారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

సావిత్రి బాయ్ పూలే భారతీయ సంఘసంస్కర్త తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలు, రచయిత స్త్రీ జనోద్ధరణకు ఆడపిల్లల చదువు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి, చైతన్య మూర్తి, సామాజిక ఉద్యమకారిణి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే భార్య ఈమె మహారాష్ట్ర సీతారా జిల్లాలో నయాగౌ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. సావిత్రిబాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం గర్వకారణం అని ఎంఈఓ యాదగిరి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య లు అన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి ఉత్సవాల నిర్వహించారు. సమాజంలో మహిళల పట్ల అనాదికాలంలో జరిగిన అకృత్యాలను ధైర్యంతో అడ్డుకొని మహిళల అక్షరాస్యత కోసం అహర్నిశలు కృషిచేసిన మహానురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ ఉపాధ్యాయులు పనిచేయాలని వారన్నారు. మాసాయిపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మపురి రామ లక్ష్మమ్మ మాధవి ముఖ్యఅతిథిగా విచ్చేసి మహిళా ఉపాధ్యాయులను శాలువులతో సన్మానించారు. వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలను శాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు విద్యార్థినిలు నిరంతరం బాలిక విద్య కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్స్ తగ్గించి, బాలిక విద్యను పెంపొందించాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి

నవతెలంగాణ-సంగారెడ్డి



డ్రాప్ అవుట్స్ తగ్గించి, బాలిక విద్యను పెంపొందించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని గత 10 సంవత్సరాలుగా టీఎస్ యుటిఎఫ్ ఎస్టిఎఫ్ఐ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ వస్తోందని, ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకొని జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపడానికి ఉత్తర్వులు ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ యుటిఎఫ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. సావిత్రిబాయి పూలే దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలలను స్థాపించి బాలిక విద్య కోసం ఎంతో తపించారని, వితంతు శరణాలయాలు ఏర్పాటు చేసి వితంతు పునర్వివాహాలను జరిపించారని, జీవితమంతా ప్రజా సేవకే సమర్పించారని కొనియాడారు. వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, బాలికలకు పాఠశాలలు, పని ప్రదేశాలు, ప్రయాణాల్లో రక్షణ కల్పించాలని, చైల్డ్ కేర్ లీవ్ ను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన దానికి అనుగుణంగా రెండు సంవత్సరాలు ఇవ్వాలని, నూతన విద్యా విధానం- 2020 అమలును నిలిపి వేయాలని, విద్యార్థుల డ్రాప్ ఔట్ తగ్గించి, బాలిక విద్యను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి .శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.అరుణశ్రీ, జిల్లా కార్యదర్శి వి.అనురాధ, బి.సాయి తేజ, పి. ప్రసన్న, ఆర్.సింహాచలం నాయకులు సంజీవయ్య, ఏ.వెంకయ్య, ఎం. సుచరిత, జగన్మోహన్, బి .అశోక్, దేవేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ గర్జనకు భారీగా తరలిన బీసీలు

నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇచ్చిన బీసీ గర్జన పిలుపుమేరకు మనోహరాబాద్ మండలం నుంచి బీసీ నాయకులు డి నరేష్ ముదిరాజ్, పంజా బిక్షపతిల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత చేపట్టిన బీసీ గర్జన విజయవంతమైదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసేవరకు బీసీలంతా ఐక్యమత్యంగా ఉండి సాధించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బీసీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.



వెంకటాయపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-తూప్రాన్



తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘసంస్కర్త,రచయిత్రి,స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను వెంకటాయపల్లిలో జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పి.శారద ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం చాలా సంతోషకరమన్నారు. భారతదేశంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలుగా పేరొందిన సావిత్రిబాయి పూలే మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. అత్యాధునిక భారత మొదటి ఉపాధ్యాయురాలు మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన సంఘసంస్కర్త అని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయునీలను ఘనంగా శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్.పి శారద, ఉపాధ్యాయులు జి.సిద్దిరాములు, శివకుమార్, రతన్, రవీందర్, మహిళా ఉపాధ్యాయినిలు వసుధ, జ్యోతి, పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీనాజ్, శ్యామల, జ్యోతి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వెల్దుర్తి : మాసాయిపేట మండల వనరుల కేంద్రం వద్ద తహశీల్దార్ జ్ఞానజ్యోతి, విద్యాధికారి లీలావతిలు తెలంగాణ పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు ధర్మపురి పి ఆర్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాగ రెడ్డి హరిరంజన శర్మ, మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీశైలం కనకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బాలమణి జిల్లా కార్యదర్శులు దయాకర్ రవి, పిఆర్టియు సంఘ క్రియాశీల సభ్యులు బ్రహ్మానందం సంఘ ప్రాథమిక సభ్యులు రాజేశ్వరరావు అక్బర్ పాషా, వాణి, కళ్యాణి, హిమాన్ను, రాజమణి, శిరీష, భాగ్యలక్ష్మి, వసంత లక్ష్మిలు పాల్గొన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎంఈఓ లీలావతిని పిఆర్టియు మాసాయి పేట సంఘం పక్షాన శాలువాలతో సన్మానించారు.



IN THE COURT OF THE HON'BLE SPECIAL COURTS AND DISPOSAL OF COMMERCIALDISPUTES AT: L.B NAGAR
IA. NO. 488 OF 2024 IN COS NO.16 OF 2023

Between:
1. Mohd Kaleemuddin, S/o. Mohd Khajamoinuddin. Aged: 58 years, Occ: Business, R/o. H.No.4-6/4, Marpally Village and Mandal, R.R Dist.
2. Mohammed Ghouse, S/o Mohiuddin, Aged: 65 Years, Occ Business, R/o.H.No.8-1-523/429, Tolichowki, Hyderabad.
Petitioners/Plaintiffs No.1 & 2.
AND
1. Madapati Venu, S/o. M. Venkata Raju Aged: 64 Years, Occ: Business, Rio. H.No. 7-57/1, C/o Shiva Reddy, Pramukh Nagar Colony, Isnapur Village, Patancheru Mandal, Medak District.
2. Madapati Padmavati, S/o. M Venu, Aged: 49 Years, Occ: Business, R/o. H.No. 7-57/1, C/o Shiva Reddy, Pramukh Nagar Colony, Isnapur Village, Patancheru Mandal, Medak District.
Respondents/Defendants No1&2

Please take notice that the above IA No.488 of 2024 is posted to 20/01/2025, for the appearance of you Respondent No 1 and 2 and Please take notice that the above suit vide COS No.16 of 2023 is posted to **20/01/2025,** for the appearance of Defendant No.1 & 2, hence you are hereby directed to appear before the above said Hon'ble Court on **20/01/2025** at 10.30 A.M., either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits.

// BY ORDER OF THE COURT //
Sd/-
M/s. MOHD VASEEUDDIN AHMED ALI, KISHORE, RAVINDER, SHAHNAWAZ, AZEEM KHAN ADVOCATES
Off: 8-1-351/A/15, 2 Floor Adams Colony, Tolichowki, Hyderabad.
Cell: 9154018881, 9550604904,

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
A.S. No. 597 of 2011

Between:
J. Eswara Krishna ...Appellant
Versus
St. Louis Educational Society & 11 others ...Respondents

NOTICE

To,
1. Kattela Gyaneshwar, S/o. Radhakrishna, R/o. heemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.3
2. Kattela Jagadeeshwar, S/o. Radhakrishna, R/o. heemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.4
3. Kattela Narsing Rao, S/o. Radhakrishna, R/o. heemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.5
4. Kattela Krishna, S/o. adhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.6 5. Kattela Suhash @ Suhash Chander, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.7 6. Kattela Vijay Kumar, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.8
7. Kattela Vinod Kuma, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District....Respondent No.9
8. Kattela Srinivas, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.10

Please take notice that J Eswara Krishna being Appellant has filed the above Appeal before this Hon'ble High Court of Telangana, questioning the Judgment and Decree passed in O.S. No.57/2006 by the Hon'ble Senior Civil Judge, Medak District. The above matter will appear before this court on **10-02-2025** and you are hereby directed to appear either in person or through a Pleader duly instructed to proceed in the above matter. Please also take notice that if you do not appear the matter will be proceeded ex-parte against you. This notice is given by the order of the court.

Ashok Kumar Agarwal
Advocate
Office at C-17, RKS Apartments Hyderguda, Hyderabad, T.S.
Counsel for Appellant

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
A.S. No. 624 of 2011

Between:
Vijaya Agencies ...Appellant
Versus
St. Louis Educational Society & 11 others ...Respondents

NOTICE

To,
1.Kattela Gyaneshwar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.3
2.Kattela Jagadeeshwar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.4
3.Kattela Narsing Rao, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.5
4. Kattela Krishna, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.6
5. Kattela Suhash @ Suhash Chander, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.7
6. Kattela Vijay Kumar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.8
7. Kattela Vinod Kuma, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.9 8. Kattela Srinivas, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.10

Please take notice that Vijaya Agencies being Appellant has filed the above Appeal before this Hon'ble High Court of Telangana, questioning the Judgment and Decree passed in O.S. No.59/2006 by the Hon'ble Senior Civil Judge, Medak District. The above matter will appear before this court on 10-02-2025 and you are hereby directed to appear either in person or through a Pleader duly instructed to proceed in the above matter. Please also take notice that if you do not appear the matter will be proceeded ex-parte against you. This notice is given by the order of the court.

Ashok Kumar Agarwal
Advocate
Office at C-17, RKS Apartments Hyderguda, Hyderabad, T.S.
Counsel for Appellant

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
A.S. No. 83 of 2014

Between:
Vardhan ...Appellant
Versus
St. Louis Educational Society & 11 others ...Respondents

To,
1. Kattela Gyaneshwar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.3
2. Kattela Jagadeeshwar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.4
3. Kattela Narsing Rao, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.5
4. Kattela Krishna, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.6
5. Kattela Suhash @ Suhash Chander, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.7
6. Kattela Vijay Kumar, S/o. Radhakrishna, R/o. Bheemrao pally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.8
7. Kattela Vinod Kuma, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.9
8. Kattela Srinivas, S/o. Radhakrishna, R/o. Bheemraopally Village, Chegunta Mandal, Medak District. ...Respondent No.10

Please take notice that Vardhan being Appellant has filed the above Appeal before this Hon'ble High Court of Telangana, questioning the Judgment and Decree passed in O.S. No.58/2006 by the Hon'ble Senior Civil Judge, Medak District. The above matter will appear before this court on 10-02-2025 and you are hereby directed to appear either in person or through a Pleader duly instructed to proceed in the above matter. Please also take notice that if you do not appear the matter will be proceeded ex-parte against you. This notice is given by the order of the court.

Ashok Kumar Agarwal
Advocate
Office at C-17, RKS Apartments Hyderguda, Hyderabad, T.S.
Counsel for Appellant

నవతెలంగాణ
4
సిద్దిపేట
శనివారం | 04 జనవరి 2025 | www.navatelangana.com

మద్యపాన రహిత గ్రామంగా తిమ్మాపూర్

-మద్యం అమ్మొద్దు..తాగొద్దుని..
-గ్రామస్తుల తీర్మానం



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామస్తులు శుక్రవారం సొంతంగా అందరు కలిసి మద్యపాన రహిత గ్రామం గా తీర్చిదిద్దుతామని మూకుమ్మడిగా తిర్మానం చేసుకున్నారు. ఎవరైనా సరే గ్రామంలో మద్యం అమ్మొద్దని, తాగొద్దని తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మడంతో మద్యం తాగి పలు కుటుంబాల్లో చాలా గొడవలు జరుగుతున్నాయని వివరించారు. మద్యం అమ్మితే రూ.5 లక్షల జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. అలాగే ఎవరైనా మద్యం కొనుగోలు చేస్తే రూ.10వేల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా దొంగ చాటున మద్యం అమ్మితే ఆ సమాచారాన్ని గ్రామస్తుల దృష్టి తీసుకువస్తే వారికి రూ.5వేల నగదు ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. రాసుకున్న తీర్మాన పత్రాన్ని జగదేవపూర్ ఎస్సై చంద్ర మోహన్ కూడా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

బావి దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు

-నవతెలంగాణ కథనానికి స్పందన

స్పందన



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి, వల్లంపట్ల, గ్రామాల మధ్యలో రోడ్డు పక్కన బావికి రక్షణగా ముండ్ల కంప చెట్లు అనే శీర్షికను నవతెలంగాణ పత్రికలో శుక్రవారం ప్రచురిం చడంతో స్పందించిన మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, బావి దగ్గర తాత్కాలికంగా రెండు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఇరువైపులా ఏర్పాటు చేశారు. బావి దగ్గర ప్రమాదం జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ఎస్ఐ కి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన నవతెలంగాణ పత్రిక యాజమాన్యానికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భావి వద్ద తాత్కాలిక హెచ్చరిక బోర్డులు కాకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో బావికి రక్షణ గోడ నిర్మించాలని వాహనదారులు కోరుకుంటున్నారు .

విద్యుత్ కార్మికులకు అండగా టీజీ యూఈఈయూ

- నేటి నుంచి టీజీ యూఈఈయూ రాష్ట్ర 4వ మహాసభలు
- ముస్తాబైన సిద్దిపేట



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ రంగా కార్మికులకు ఏ సమస్య ఉన్న నేను అండగా ఉన్న అంటూ, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న విద్యుత్ రంగ సంస్థ టీజీఎస్ యూఈఈయూ(సీఐటీయూ) దేశ, రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ పాత్ర ఎంతో కీలకం. అలాంటి విద్యుత్తును ప్రజలకు, పరిశ్రమలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వారు విద్యుత్తు రంగ సంస్థ ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్‌లు. ఈ రంగ ఉద్యోగుల, కార్మికుల, ఆర్టిజన్‌ల సమస్యల పరిష్కారానికి, వారికి తోడుగా ఉంటూన్న సంస్థ టీజీఎస్ యూఈఈయూ. విద్యుత్తు రంగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేయకుండా, కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ అదే విధంగా, ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పోరాడుతున్న సంగం టీజీఎస్ యూఈఈయూ. నేటి నుంచి రెండు రోజుల పాటు సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో రాష్ట్ర టీజీఎస్ యూఈఈయూ నాలుగో మహాసభలకు వేదిక కానుంది.

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీజీఎస్ యూఈఈయూ పని..

సమాజాభివృద్ధికోసం నిరంతరం కృషి చేసే విద్యుత్ ఉద్యోగుల భద్రత, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీజీఎస్ యూఈఈయూ పనిచేస్తుంది. సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పు ఇంకా అమల్లోకి రాలేదు, పర్మినెంటు ఉద్యోగులు, ఆర్టిజన్లు, పీసెట్ వర్కర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రయివేటు మీటర్ రీడర్లు, ఆన్ మ్యాన్ట్ అంటూ రకరకాల పేర్లు చెప్పి వారందరి శ్రమను దోచేస్తూ, విద్యుత్ సంస్థల అవసరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చుకుంటున్నాయి. ఈ సమస్యల సాధన కోసం యూనియన్ పని చేస్తున్నది. గత పాలకుల అసంబద్ధ నిర్ణయాలతో ఎంతోకాలంగా విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న వారిని ఆర్టిజన్స్ గా నామకరణం చేసి వారినీ ఇంకా రెగ్యులర్ కార్మికులుగా చేయకపోవడంతో, వారిని రెగ్యులర్ కార్మికులుగా చేయాలని లక్ష్యంతో యూనియన్ పని చేస్తున్నది. పీసెట్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన సంస్థ.

జెండా ఆవిష్కరణతో మహాసభల ప్రారంభం...

టీజీఎస్ యూఈఈయూ నాలుగో రాష్ట్ర మహాసభలు జెండా ఆవిష్కరణతో శనివారం ప్రారంభం కానున్నాయి. ఈ మహాసభలకు ఆహ్వాన సంఘం చైర్మెన్ నవతెలంగాణ ఎడిటర్ సుధా భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, యూఈఈయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ రావు, గోవర్ధన్, ఈఈఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సుదీప్ దత్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొనున్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి...



ఈనెల 4, 5న సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో జరుగు యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నాయి. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి. విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై కూలంకషంగా చర్చలు జరుగుతాయి. మహాసభల నిర్వహణ కోసం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని ప్రయివేట్ పరం చేయడానికి మోడీ సర్కార్ చేస్తున్న విధాన నిర్ణయాలు, వాటిని ఎలా తిప్పికొట్టాలనే అంశాలపై చర్చలు జరుగుతాయి.

-కాటం మధు, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు.

నిరంతర పోరాటాలే....



విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీజీఎస్ యూఈఈయూ) నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంది. జేఏసీగా విద్యుత్ ఉద్యోగుల ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది. ఆయా సంస్థల సీఎమ్ డీలను కలిసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వినతిపత్రాలు సమర్పిస్తున్నది. వానికోసం ఒంటరి పోరాటాలు చేస్తూనే, ఆర్టిజన్ల కన్వర్షన్ కోసం జేఏసీగా ఉద్యమిస్తున్నది. విద్యుత్ సంస్థల్లోని కార్మిక, ఉద్యోగ సంఘాల ఐక్యత నిరంతరం కృషి చేస్తూనే ఉంది. పీస్ రేట్ వర్కర్స్, మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, హమాలీలు వంటి క్షేత్రస్థాయి కార్మికుల శ్రమకు గుర్తింపు కోసం నిరంతరం గళం ఎత్తుతూ, ప్రభుత్వాలకు వారి సమస్యల్ని వినిపిస్తూనే ఉంది. రెండు రోజులపాటు జరుగు రాష్ట్ర మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొనున్నారు.

-చంద్రారెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి.

ఆస్పత్రి ప్రాంగణంలో వ్యాక్సిన్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వన్ కుమార్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిల్లా వ్యాక్సిన్ నూతన స్టోర్ నీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు రావలసిన వ్యాక్సిన్ ను ఈ నూతన స్టోర్ లో భద్రపరచడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రకళ, డాక్టర్ ఆనంద్, ఏవో నవీన్ రాజ్ కుమార్, ఫార్మసిస్టులు వెంకటేశ్వర్లు, నాగరాజు, డివిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతరావుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు వైద్యం అందజేయడం జరుగుతుందని డాక్టర్ రాంజీ అన్నారు. శుక్రవారం జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో గజ్వేల్ మండలం అనంతరావు పల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు, జబ్బు చేసిన పశువులను పశువుల డాక్టర్లకు చూపించాలని కోరారు. ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజిరెడ్డి, గోపాలమిత్ర గౌరీ,నిహాల్ రెడ్డి, సింగాటం పశు వైద్యశాల డాక్టర్, వి.ఎ. కిరణ్, వి.ఎ. మహేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్,భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు దూలిమిట్ట, మద్దూరు మండల కేంద్రాల్లో నేడు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, దూలిమిట్ట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అదేవిధంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని రేణుకా గార్డెన్‌లో ఉదయం 11:30 గంటలకు చేర్యాల పట్టణం, చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.

హరీశ్‌రావుకు మాజీ జెడ్పీటీసీ శుభాకాంక్షలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మాజీ మంత్రి హరీశ్ రావును 2025 నూతన సంవత్సరం సందర్భంగా శుక్రవారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని దౌల్తాబాద్ తాజా మాజీ జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి హరీశ్ రావు సహకారంతో గ్రామాలు అభివృద్ధి సాధించాయని వారు గుర్తు చేశారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని వారు పేర్కొన్నారు.

విద్యార్థులు ఆచార్యులైన వేళ



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

విద్యార్థులు ఆచార్యులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారని సరస్వతి విద్యాపీఠం సిద్దిపేట జిల్లా కార్యదర్శి సాంబశి వరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని తడకపల్లి గ్రామ శివారులోనీ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం అనేది విద్యార్థులు ఆచార్యులుగా మారడం వలన ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనం తెలుస్తుందని అలా సమాజంలో బాధ్యతాయుతంగా ఉన్నతస్థానంలో స్థిరపడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తడ్కమడ్ల ఈశ్వరయ్య, పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, కరీంనగర్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, పాఠశాల కార్యదర్శి మంతపురి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కాలమాని ఆవిష్కరణ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం కాలమానిని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్జీటీయూ నంగునూరు మండల అధ్యక్షుడు బాలకిషన్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకై ఎస్జీటీయూ ఏర్పడిందని ప్రతి ఉపాధ్యాయుడు ఎస్జీటీయూలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్జీటీయూ నంగునూరు మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గోవర్ధన్ , యాదవ రెడ్డి, చంద్రం కళ్లాటి శ్రీనివాస్ ,వెంకటేశం, రాంరెడ్డి, కవిత, యాదయ్య, పాల్గొన్నారు.

మద్దూరు, లద్నూర్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మద్దూరు ,లద్నూర్ ప్రభుత్వ ఆసుప త్రులను హుస్నాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ నారాయ ణరావు, శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వసతులను ఓపీ, సిబ్బంది హాజరు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కావిడి రజిత, సుధీర్ రాజ్, మహేందర్, తదితరులున్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవులపల్లి కిష్టయ్యతో కలిసి ఎంఈఓ మీనాంజనేయులు, ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డీటీఎఫ్ పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొలుపుల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాబు, బీ నరసింహులు, మల్లేశం, సత్యనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కెనపల్లి మోడల్ స్కూల్లో ప్యానల్ ఇన్స్పెక్షన్

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్లో ప్యానల్ ఇన్స్పెక్షన్ జరిగిందని ప్రిన్సిపాల్ జానయ్య తెలిపారు.ప్యానల్ సభ్యులు డాక్టర్ వన్నీస్సా, దుర్గాప్రసాద్, రవీంద్ర గౌడ్, బుచ్చిబాబు, సతీష్ కుమార్, నర్సింహులు సాయంత్ర వరకు వివిధ అంశాలను పరిశీలించారని చెప్పారు. అధ్యాపకుల బోధన విధానం, తరగతి నిర్వహణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మూత్రశాలల నిర్వహణ, మధ్యాహ్న భోజన నాణ్యత, పాఠశాలలోని వివిధ ప్రయోగశాలలు, విద్యార్థుల ప్రగతి పరిశీలించిన అంశాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి అధ్యాపక బృందానికి పలు సూచనలు ఇచ్చారని పేర్కొన్నారు.

ప్రజలను చైతన్యం చేసేందుకే కనువిప్పు

- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజలను చైతన్యం చేసేందుకే పోలీసు కళాబృందంచే కనువిప్పు అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ సిఐ బి సైదా అన్నారు. గురువారం రాత్రి గజ్వేల్ పట్టణంలోని 1 వ వార్డు ఎస్సీ కాలనీలో కనువిప్పు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ బి. సైదా మాట్లాడుతూ స్కూల్, కాలేజీకి వెళ్లే యువతి యువకులపై తల్లిదండ్రులు ఒక కన్నేసి ఉంచాలన్నారు. తరచుగా పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. స్కూల్, కాలేజ్ ప్రిన్సిపల్ హెడ్మాస్టర్ లతో పిల్లల ప్రవర్తన గురించి ఆరా తీయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుగ్మతల గురించి కళాబృదం అవగాహన కల్పిస్తుందన్నారు. సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య ప్రకాష్ హరి ప్రసాద్, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు, ప్రజలు ప్రజాప్రతినిధులు, యువతి, యువకులు, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

- జిల్లా సెక్టోరియల్ అధికారి రామస్వామి



నవతెలంగాణ-రాయపోల్

సమతుల పౌష్టికాహారంతోనే విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందించాలని జిల్లా సెక్రెటరీ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194 జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ (పౌష్టికాహార పండగ) నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాలైనటువంటి మూడువందలకు పైగా వంటకాలను పిల్లలచే వారి తల్లిదండ్రుల సహాయంతో తయారు చేయించి కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్, విటమిన్స్, జంక్ ఫుడ్‌లకు సంబంధించిన పౌష్టికాహారలు పండుగలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. గత నాలుగు ఏండ్ల నుంచి పాఠశాల అభివృద్ధికి సహాయపడిన ఆస్ట్రేలియా ఎన్నారై దంపతులు వుడెం విజయలక్ష్మి- మైపాల్ రెడ్డి, సింగపూర్ ఎన్నారై దంపతులు జంగం సారిక-ప్రవీణ్ గౌడ్, నరేందర్ రెడ్డి పాఠశాలకు విచ్చేసి 1000 నోటుబుక్స్, పలకలు, పరీక్ష ప్యాడ్లు, రెండు గ్రీన్ బోర్డ్స్, కంప్యూటర్ సిపియు, ఎంఈఓ కార్యాలయానికి డిజిటల్ గడియారం, తల్లిదండ్రులు లేని కస్తూరి చరణ్, కస్తూరి రిత్విక‌లకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వీరితోపాటు గ్రామ యువకులు కూడా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధ, పీఆర్టీయూ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

- ఎంఈఓ వరదరాజు



నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మద్దూరు ఎంఈఓ వరదరాజు కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, అధ్యక్షతన ఎల్టా మండల కన్వీనర్ లక్ష్మీనరసయ్య, ఆధ్వర్యంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్, ఎస్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా ఇంగ్లీష్ ఒలంపియాడ్. ఉపన్యాస. పోటీలు మండల స్థాయిలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో షీబాత బస్సుమ్, శ్రీద్యుతి, సుమయ్య, సిరివల్లి, ద్వితీయ స్థానంలో ఆపియా, ఐమన్, వర్ష రోషిని, ఎస్ రాంచరణ్, లు నిలిచారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ వరదరాజు ముఖ్యఅతిథిగా ప్రశంస పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర భాను, సర్వర్, కార్తీక్, రామకృష్ణ, మల్లేశం, నర్సింహులు, యాదగిరి ,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

టీజీ యూఈఈయూ మహ సభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-తొగుట

సిద్దిపేటలో టీజీ యూఈఈయూ నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 4,5 తేదీలలో సిద్దిపేటలో నాలుగో రాష్ట్ర మహా సభల సందర్భంగా గజ్వేల్ డీఈ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సదర్భం గా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ సభల్లో కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి 2022 సంవత్సరం లో విద్యుత్తు అమెండ్మెంట్ బిల్లును, విద్యుత్ ప్రైవేటీకరణ ను వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి పోరాటాల రూపకల్పన గురించి చర్చించాలని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలకు ఈఈ ఎఫ్ఐఆల్ ఇండియా కార్యదర్శి సుదీప్ దత్, నవ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ సుధా భాస్కర్ ముఖ్య అతిథి లుగా పాల్గొంటున్నారని చెప్పారు. కాబట్టి కార్మికులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ కవిత, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్, గజ్వేల్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ చెంద్రం యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్, మీటర్ రీడర్ అధ్యక్షులు కర్ణాకర్, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, దేవదాస్ పాల్గొన్నారు.

గజ్వేల్: తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డీఈ ఆఫీస్ ముందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 4,5 సిద్దిపేటలో రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. అనంతరం గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు మాట్లాడుతూ ఈ సభల్లో కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి 2022 విద్యుత్తు అమెండ్మెంట్ బిల్లును విద్యుత్ ప్రయివేటీకరణను వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ కవిత ,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్ గారు, గజ్వేల్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ చెంద్రం యాదవ్ గజ్వేల్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్, పాల్గొన్నారు.

మను సాంస్కృతికి వ్యతిరేకంగా పోరాటమే ఆమెకిచ్చే నివాళి


- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

సనాతన మను ధర్మ శాస్త్రానికి వ్యతిరేకంగా పోరాటమే సావిత్రిబాయికి ఇచ్చే నివాళి అని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సంద బోయిన రాణి మాట్లాడుతూ ఆమె 1948లో మొట్టమొదట మహిళా పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలరా టైఫాయిడ్ అంటివాదులు ప్రబలినప్పుడు వైద్యం చేసిందని తెలిపారు కరువు వచ్చినప్పుడు ప్రజల నుంచి విరాళాలు సేకరించి గంజి కేంద్రాలు పెట్టి సామాజిక కార్యక్రమాలు నిర్వహించిందని అన్నారు. మహిళలు చదువుకుంటే దేశం బాగుపడుతుందని అస్పృశ్యత నేరమని అందరూ సమానంగా ఉండాలని సమాన హక్కులు ఉండాలని పోరాటం నిర్వహించిందని అన్నారు. నేటి బిజెపి ప్రభుత్వం మనుధర్మ శాస్త్ర విధానాలు అమలు జరిపి ప్రజలలో ఐక్యతకానివ్వకుండా విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు పెరిగాయని రాజ్యాంగం కల్పించిన హక్కులను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి రోజున మహిళా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం హర్షనీయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సందబోయిన రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుమార్ , శ్రీనివాస్, అఫ్జల్, నర్సింలు బాలమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.


అక్రమంగా దాచిపెట్టిన బియ్యం పట్టివేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణంలో రేషన్ డీలర్ దేవయ్య మరో వ్యక్తి పడకండి ఉమాపతి కలిసి అక్రమంగా దాచిపెట్టిన 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, చేర్యాల పోలీసులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల 8712667445, 8712667446, 8712667447 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే చట్టబద్ధమైన బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని కామారెడ్డి కాంగ్రెస్ డిక్లరేషన్‌లో ప్రకటించిందని, అయితే నేటికీ అతీ గతీలేదని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకొని హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత చేపట్టిన బీసీ సదస్సుకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్న సందర్భంగా గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహించి ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 23 శాతం నుండి వెంటనే 42 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తేనే ఎన్నికలు చేపట్టాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే 42 బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. బీసీలకు సామాజిక న్యాయం సాధించే క్రమంలో ఐక్యంగా ముందుకు సాగుతామని, కామారెడ్డి డెకరేషన్లో ప్రకటించిన హామీల అమలుకు ఉద్యమిస్తామని, పోరాటం చేపడతామని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బిసి-డి నుండి బీసీ ఏ కుమార్చాలని డిమాండ్ చేశారు.

విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యం



నవతెలంగాణ-దుబ్బాక

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే 'విద్యా సాంస్కృతిక సంబరాల' ముఖ్య ఉద్దేశమని మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈనెల 6న నగరం గేట్ వద్ద గల రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న 'విద్యా సాంస్కృతిక సంబరాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అధికారులు హాజరవుతారని వెల్లడించారు. శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారన్నారు. విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి జట్టు స్ఫూర్తి, సహకార గుణం, స్నేహపూర్వక పోటీలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. **మహిళా టీచర్లకు సన్మానం..** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. చిట్టాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న మహిళా టీచర్లు శ్రీవిద్య, జ్యోతి లను చిట్టాపూర్, భూంపల్లి జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి ఎంఈఓ అంజయ్య శాలువాలతో సత్కరించారు. వారి వెంట జడ్పీహెచ్ఎస్ భూంపల్లి, చిట్టాపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బీ.రాజేందర్, టీ.ప్రభాకర్ రెడ్డి, వివిధ కమిటీల బాధ్యులు ర్యాకం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE : AT JANGAON
I.A.NO. OF 383 OF 2023
IN
O.S.NO. 276 OF 2023
Between:
Cheerla Venkateshwarlu ...Petitioner/Plaintif
And
Cheerla Lalitha & Others ...Respondents/Defendants
SUMMONS/NOTICE
To
R1/D1) Cheerlu Lalitha, W/o. Venkateshwarlu, Aged: 40 years, Occupation: Business, R/o. Poosala wada, Gajwel Village and Mandal, Siddipet District, Telangana State
R2/D2) Elleshwaram Bikshapathi, S/o. Jakkaiah, Aged: 40 years, Occupation: Business, R/o. H.No. 5-40, Singapur Village, Gajwel Mandal, Siddipet District, Telangana State.
Please take Notice/Summons that the plaintiff has filed a suit for Declaration and Null and Void Register Sale Deed vide document No. 1762/2023 and Correction of Grampanchayat Records and Consequential Injunction against you. The above suit is posted on: 05-03-2025 for your appearance. Therefore you are hereby informed to appear before the Hon'ble Additional Junior Civil Judge at Jangaon on 05-03-2025 at 10-30 AM, without fail either in person or through an advocate failing which the matter will be decided in your absence.
//BY ORDER OF THE HON'BLE COURT//
SRI. ALLE BALARAJU
M.Sc., LLB.,
ADVOCATE, JANGAON
CELL No: 9848827873

పరీక్షల కోసం మానసిక ఒత్తడికి గురి కావొద్దు



నవతెలంగాణ-గజ్వేల్

వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండటం కోసం ఇంటర్మీడియట్ విద్యా శాఖ సూచనల మేరకు స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ ప్రోగ్రాం స్పీకర్ వడ్డేపల్లి నగేష్ మాట్లాడుతూ పరీక్షల వేళ విద్యార్థులు మానసిక స్థైర్యంతో ఉండాలంటే మెడిటేషన్ (ధ్యానం) తప్పనిసరి అని, ధ్యానం వల్ల చదువు పట్ల ఏకాగ్రత కుదురుతుందని, మానసిక సమస్యలు దూరమవుతాయని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ లవకుమార్, అధ్యాపకులు వెంకటరమణ, ప్రకాష్, రాజిరెడ్డి, మాధురి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

-జిల్లా కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈమే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందని ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే ను స్మరించుకోవడం అందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కురుమలకే కొమురవెల్లి దేవస్థాన చైర్మెన్ పదవి ఇవ్వాలి

-కురుమ సంఘం రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు

నవతెలంగాణ-చేర్యాల



కురుమ కులస్తులకే కొమురవెల్లి దేవస్థానం చైర్మెన్ ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఒగ్గు రాజు విలేకరులతో మాట్లాడుతూ కురుమ కులస్తుల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మెన్ పదవితోపాటు డైరెక్టర్ పదవులు కురుమలకే ఇవ్వాల్సింది పోయి జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనాభా ప్రాతిపదికన తక్కువ జనాభా గలిగిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కట్టబెడుతూ కురుమల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రెండు సార్లు కురుమలకు పదవి ఇచ్చి న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కురుమలకు చైర్మెన్ పదవితో పాటు డైరెక్టర్ లను నియమించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కురుమలను ఏకం చేసి ఉద్యమిస్తామని తెలిపారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ -దుబ్బాక



తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సాంఘిక సేవకురాలు సావిత్రి భాయి పూలే 193వ జయంతి సందర్భంగా శుక్రవారం దుబ్బాక పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ మాట్లాడుతూ కుల దురహంకార, మనువాదుల కట్టుబాట్లను ఎదిరిస్తూ ప్రతి ఒక్కరికి విద్యను నేర్పించాలని సంకల్పించిన తొలి ఉద్యమకారిణి, మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) దుబ్బాక పట్టణ, మండల కార్యదర్శులు కొంపల్లి భాస్కర్, సింగిరెడ్డి నవీన, నాయకులు సాజీద్, బత్తుల రాజు, లక్ష్మీనరసయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ప్రజలు సహకరించాలి

నవతెలంగాణ-గజ్వేల్



ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య కోరారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల సర్వేను వార్డుల వారీగా ఆఫీసర్లతో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వస్తున్న అధికారులకు సిబ్బందికి సహకారం చేయాలని ఆయన కోరారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి అలాగే ఖాళీ స్థలం ఉన్నవారికి మొదటగా ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని లబ్ధిదారులకు వివరిస్తున్నారు.

బీసీలకు బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-దౌల్తాబాద్



నిజాయితీగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పడాల రాములు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను వంచించడమే కాకుండా,వారికీ న్యాయంగా అందాల్సిన నిధులను కూడా మళ్ళించడం జరిగిందన్నారు. బీసీలకు మేలు జరగాలంటే కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. బీసీల గొంతు కోసిన చరిత్ర బీఆర్ఎస్ దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం పెద్దపీట వేస్తుంటే, బీఆర్ఎస్ కు నచ్చడం లేదని అందుకే ఈ దొంగ దీక్ష పేరిట డ్రామాలు మొదలు పెట్టిరాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా సక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-చేర్యాల ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేర్యాల ఏఎంసీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తన నిధులతో రూ.లక్ష ఐమాక్స్ లైటు మంజూరు చేయడంతో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేక మల్లేశంతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వూట్ల శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, నాయకులు బూరుగురాజు, పసి మమ్మద్, ఎల్ ఎస్ నారాయణ రెడ్డి, ముంతాజ్, వేణు, తదితరులు ఉన్నారు.

అనారోగ్య సమస్యలతో మహిళ మృతి

నవతెలంగాణ-దుబ్బాక



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఓ మహిళ ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన దుబ్బాక మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం జరిగింది.ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు పట్టణానికి చెందిన అబ్బత్తిని విమల (63) కొడుకు రాజేష్, కోడలితో కలిసి జీవనం కొనసాగిస్తోంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవలే 4 సర్జరీలు జరిగినప్పటికీ.. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మానసికంగా కృంగిపోయింది. దీంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లోని దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఉదయం గమనించిన కుమారుడు స్థానికులకు,పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు పంచనామ నిర్వహించి, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

నవతెలంగాణ-దుబ్బాక



తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15 వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ, అణగారిన వర్గాల ప్రజల కోసం ఎన్నో ఆటుపోట్లు, అవమానాలను భరించి, ప్రతి ఒక్కరికి విద్యను నేర్పించిన గొప్ప త్యాగధనురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. ఆమె వెంట జీ.మానస, సీహెచ్.వాణి, రమ, సత్యలక్ష్మి, జయ, ఉమ, రాజమ్మ పలువురున్నారు.

జిల్లా వైద్య అధికారిని కలిసిన టీఎన్జీవోస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో లోని వైద్యం శాఖ కార్యాలయం శుక్రవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ని ఆవిష్కరించారు.

సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ఘన నివాళి

నవతెలంగాణ-సిద్దిపేట



సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర భారతదేశానికే ఆదర్శమని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు మేడికాయల వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్‌తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం, కుల వివక్ష విముక్తి కోసం సావిత్రిబాయి పూలే అనేక పోరాటాలు చేశారన్నారు. భారత దేశంలో మహిళలను అగ్రగామిగా నిలిపిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలిపల్లి లక్ష్మణ్, కొండం రవీందర్ రెడ్డి, ఏలేటి వెంకటరెడ్డి, పడిగే లింగం, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షల వెల్లువ







నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీఓ లు, జిల్లా అధికారులు, కలెక్టరేట్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులున్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి..జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మను చౌదరిను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్..శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరిని శుక్రవారం ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొన్నమ్మల యాదగిరి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, కపిల్, అరుణాకర్, రాం చెంద్రం, రాజేష్, రాజమల్లు, కనకరాజు, నాగరాజు, మధు, సీను, ప్రకాష్, ఓం ప్రకాష్, పాల్గొన్నరు.

నవతెలంగాణ-గజ్వేల్

నూతన సంవత్సర సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరిని శుక్రవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలు బండారు శ్రీకాంత్ రావు, నాయిని యాదగిరి, భాను ప్రకాష్ రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్ గుప్త తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ను విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా కలెక్టర్ మను చౌదరిని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను బహుకరించారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట : చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీస్ ఫర్ చిల్డ్రన్ స్కీం-2024 ద్వారా పిల్లలకి ఉన్న ప్రాథమిక హక్కులు, వారి భాద్యతల గురించి చెప్పడం జరిగిందని, విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పులే తెలంగాణ వెల్ఫేర్ రెసిడెన్షియాల్ స్కూల్ (బాయ్స్)లో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ స్కీం ద్వారా పిల్లలకి గార్డియన్షిప్ ఆక్ట్, డౌరీ, పోక్స్ ఆక్ట్ గురించివివరించినట్లు తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ద్వారా అందరికీ సమాజంలో జీవించే హక్కు ఉంటుందని తెలిపారు. అనంతరం అక్కడ వంట గది, హాస్టల్, బాత్ రూమ్స్‌ను తనిఖీ చేశారు. న్యాయపరమైన సలహాలు సూచనల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపల్ పి. శ్రీలత, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాము, టూ టౌన్ సీఐ ఉపేందర్, అడ్వకేట్ రియాజొద్దిన్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పరీక్షలు





నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలకు చెందిన 9 ,10వ తరగతి విద్యార్థులకు ఆంగ్లంలో ఉపన్యాస పోటీ, వ్యాకరణాంశాలకు సంబంధించి (ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లు) రెండు రకాలుగా ఈఎల్టీఏ మర్కుక్ మండలం కన్వీనర్ ఆర్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరీక్షలు శనివారం నిర్వహించారు. ఉపన్యాస పోటీలో మొదటి స్థానంలో బి. శ్రీజ ఉన్నత పాఠశాల మర్కుక్ విద్యార్థిని, రెండో స్థానంలోఎల్. వర్షిత మర్కుక్ ఉన్నత పాఠశాల, మూడో స్థానంలో ఎల్. వైష్ణవి ఉన్నత దామరకుంట పాఠశాల నిలిచారు. వ్యాకరణాంశాలకు పరీక్షల్లో మొదటి స్థానం బి. శ్రీజ ఉన్నత పాఠశాల మర్కుక్, రెండవ స్థానంలో సి హెచ్. విఘ్నేశ్వరి ఉన్నత పాఠశాల మర్కుక్, మూడో స్థానంలో ఏ. నవ్య శ్రీ , ఉన్నత పాఠశాల పాములపర్తి విద్యార్థిని నిలిచారు. ముఖ్యఅతిథిగా మర్కుక్ మండల ఎంఈఓ ఏ. వెంకట రాములు, మర్కుక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి . వెంకటేశం , బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులున్నారు

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్(టీఈఓ) కాంపిటీషన్ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మాట్లాడుతు ఆంగ్లం గ్లోబల్ లాంగ్వేజ్ అని, ఇంగ్లీషు నేర్చుకోవడం " చదివి దేశవిదేశాల్లో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గడించి వచ్చని తెలియజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.రామస్వామి మాట్లాడుతు ఆంగ్ల భాష వలన కమ్యూనికేషన్, నైపుణ్యం నేర్చుకోవచ్చు అని అన్నారు. ఇంగ్లీషు బాషా విద్యార్థులను ఉన్నత స్థానంలో ఉంటామని తెలిపారు. తదితరులు మాట్లాడానారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అంక్షాపూర్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, వనిత, భూపాల్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు పెద్దపీట వేయడమే ముఖ్యం

• సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మహిళల రక్షణకు పెద్దపీట వేయడం ముఖ్యమని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. శుక్రవారం సీపీ ఆఫీస్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది సీపీని కలసి మొక్కలు పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్ అనురాధ కేక్ కట్ చేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతన ఆశయాలతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని, 2024 శాంతి భద్రతల విషయంలో మెరుగైన సేవలు అందించినందుకు పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. మహిళలకు, బాలికలకు సంబంధించిన కుటుంబ సమస్యలను, కేసులను ఒకే దగ్గర పరిష్కారమయ్యే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్ ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, యాదగిరి, రవీందర్, ఎస్సై ఇన్స్పెక్టర్లు కిరణ్, పాల్గొన్నారు.



చలో గజ్వేల్ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -ములుగు



5వ తేదీన గజ్వేల్‌లో జరగబోయే మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనం మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము నవీన్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ నాయకత్వం లోనే మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ములుగు మండలంలోని వివిధ గ్రామాలలో మాదిగ నాయకులు కలిసి ఊరు ఊరా తిరుగుతూ మాదిగల ఐక్యతే మాన లక్ష్యం అంటూ మేమూ సైతం అంటు ముందుకు వచ్చినారు. గ్రామాలు బండ మైలారం కొత్తూరు, కొక్కొండ, సింగానగూడ, అచ్చయ్యపల్లి, లక్ష్మక్క పల్లి నాగిరెడ్డిపల్లి, మామిడాల్, బహిలంపూర్ ప్రతి గ్రామంలో పది పది డప్పులతో ఈ ఆత్మీయ సమ్మేళనకు హాజరవుతామని అన్నారు. బస్వాపూర్ గ్రామంలో నవిన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మాదిగలు ఎమ్మార్పీఎస్ నాయకులు చెలిమెల శ్రీను, నాగరాజు, రవి,కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఉపాధ్యాయులకు ఘన సన్మానం

• ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

నవతెలంగాణ-మర్కుక్





భారతదేశ మహిళ లోకానికి అక్షరాన్ని పరిచయం చేసిన సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షనే అమలు చేయడమే కాకుండా బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన మహనీయులను కూడా గౌరవించి ఇవాళ అధికారికంగా తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జరుపుకోవాలని సూచించడం ఆయన పనితనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ రామకృష్ణారెడ్డి కనకారావు మహిళా ఉపాధ్యాయులు విజయ, తదితరులున్నారు. మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ,ఉన్నత పాఠశాల ,అంగన్వాడి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు వెంకటేశం,ఉపాధ్యాయులు రమణరావు ,సిద్దయ్య,పద్మారెడ్డి,విద్యార్థులు, ఉన్నారు.

మండల పరిధిలోని చేబర్తిలో

అక్షరం అనే ఆయుధంతో సామాజిక ఆర్థిక రాజకీయ విప్లవానికి పునాది వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేనేనని మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్ ,కాంగ్రెస్ జిల్లా ఉపాద్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చేబర్తిలో మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మెన్ జాలని యాదగిరి అద్వర్యంలో సావిత్రి బాయి పూలే 194 వ జయంతిని కాంగ్రెస్ మండల ఉపాద్యాక్షులు ర్యాకం యాదగిరిల ,కమిటీ నాయకులు కనకరాజు, చిన్ని కృష్ణతో కలసి పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో అన్ని రంగాల్లో సగ భాగాన్ని పురుషులతో సమానంగా రాణించలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కలిసి సమాజ విముక్తి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చేబర్తి మాజీ సర్పంచ్ ఆశోక్, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ స్వామి, కాంగ్రెస్ నాయకులు, ఉన్నారు.

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

• గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ప్రతి మోటార్ సైకిల్ వాహనాదారులు హెల్మెట్ లేకుంటే వాహనాలు నడపవద్దని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో సిబ్బందితో కలిసి హెల్మెట్ ర్యాలీని ప్రభుత్వ హాస్పిటల్ చౌరస్తా నుంచి ఇందిరా పార్క్, పిడిచేడ్ రోడ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించమన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి పూలదండలు వేసి హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించమన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి నేటి మహిళాలోకానికి స్ఫూర్తి ప్రదాత











నవతెలంగాణ-దుబ్బాక



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం దుబ్బాక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయునీలను ఎంఈఓ జోగు ప్రభుదాస్ చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు. అంతకుముందు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.

అక్షయకు సన్మానం..స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నేషనల్ లెవెల్ అండర్- 19 వాలీబాల్ పోటీలకు ఎంపికైన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్‌లో చదివిన పూర్వ విద్యార్థిని కర్నాల అక్షయను ఎంఈఓ ప్రభుదాస్ శాలువా కప్పి సన్మానించారు. ఈనెల 6 న విజయవాడలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కావలసిన ఆర్థిక సహకారాన్ని పాఠశాల హెచ్ఎం సాధత్ అలీ,మండల హెచ్ ఎమ్స్ అసోసియేషన్, ప్రైమరీ,అప్పర్ ప్రైమరీ మహిళ ప్రధానోపాధ్యాయులు కలిసి రూ.3 వేలను విద్యార్థిని అక్షయకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓబీఈ చక్రపాణి,హెచ్ఎం లు ఆస నాగభూషణం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దిపేట : సావిత్రిబాయి నేటి మహిళల్లోకానికి స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను టీటీడీ బోర్డు మాజీ సభ్యులు మురంశెట్టి రాములు, 43 వ వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్, పాఠశాల హెచ్ఎం మనోహర్‌లతో కలసి ఆయన సన్మానించారు. అదేవిధంగా వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన్న 21 మంది విద్యార్థినీలను మెడల్స్‌తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఎన్నో మహిళా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాల ప్రధాన్యోధ్యాయులు మనోహర్ మాట్లాడుతూ సావిత్రి బాయి పులే మహిళా లోకానికి మార్గదర్శకులని, ఆమె తన భర్త ద్వారా విద్యను నేర్చుకొని, మొట్ట మొదటగా సుమారు 150 మహిళా పాఠశాలను ప్రారంభించి మహిళాలోకానికి వన్నె తెచ్చారని తెలిపారు, మాజీ టీటీడీ సభ్యులు మురంశెట్టి రాములు, మాట్లాడుతూ సావిత్రిబాయి పులే సంఘ సంస్కర్త అని, నిరంతరం స్త్రీల అభివృద్ధికే కృషి చేసారని కొనియాడారు. గోవులను కాపాడాలని, గోవుల గొప్పతనాన్ని తెలిపినారు. కౌన్సిలర్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో పాల్గొంటున్నారని, ఈ పాఠశాల విద్యార్థినీలు జాతీయస్థాయి క్రీడల్లో రాణించడమే అందుకు నిదర్శనమని అన్నారు. పిడి సుజాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో గోసేవ మహిళా కన్వీనర్ చింత రజని, చింత రవికుమార్, రుద్రసేన జిల్లా కన్వీనర్ శ్రీరామ్ శ్రీనివాస్, పాశికంటి సత్యం, పాల్గొన్నారు.

మద్దూరు: సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకురాలు స్వాతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొదటి బాలికల పాఠశాలను ఏర్పాటు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. మహిళలందరూ అన్ని రంగాలలో సమానత్వాన్ని పొందుతున్నారంటే అది సావిత్రిబాయి పూలే కృష వల్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

బెజ్జంకి: నిమ్న వర్గాల మహిళల అభ్యున్నతికి కృషి చేసిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలేనని బీఎస్పీ మండలాధ్యక్షుడు సావనపెల్లి రాజు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం వద్ద బీఎస్పీ మండలాధ్యక్షుడు రాజు అధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బీఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి కొనియాడారు. మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జీ నిషాని రాజమల్లు, నియోజకవర్గాధ్యక్షుడు మాతంగి తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రామచంద్రం, ప్రధాన కార్యదర్శి నిషాని సురేష్, ఎడ్ల నరేష్, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ చింతకింది పర్శరాం పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే వేషధారణలో విద్యార్థిని..జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే వేషధారణలో మండల పరిధిలోని బేగంపేట సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థిని సుదీక్ష శుక్రవారం ఆకట్టుకుంది.

నంగునూరు : మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండల పరిధిలోని నంగునూరు, ఖానాపూర్ తదితర గ్రామాల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎం.డి ఇమ్రాన్, సాదుల పవన్ కుమార్, గణపురం రమేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్త్రీ విద్యపై ప్రప్రథమంగా గళమెత్తిన ఉద్యమకారిణి, ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన సావిత్రిబాయి స్ఫూర్తి మనకు ఆదర్శమని అన్నారు. సావిత్రిబాయి పూల జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, నాగేశ్, రాజు, బడే నవీన్, యాదగిరి, బద్దుల అజయ్, బొజ్జ గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి


బెజ్జంకి


గజ్వేల్ రూరల్


తొగుట


సిద్దిపేట


నంగునూరు


రాయపోల్


చేర్యాల


జగదేవపూర్


గజ్వేల్


దౌల్తాబాద్


కోహెడ


హుస్నాబాద్ రూరల్

నవతెలంగాణ-బెజ్జంకి

అట్టడుగు వర్గాల మహిళలకు చదువుతో చైతన్య నింపాలనే సదుద్దేశ్యంతో సమసమాజ స్థాపనకు కృషి చేసిన సావిత్రి బాయి పూలే పోరాటం ఆదర్శనీయమని మానకొండూర్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు శానగొండ శరత్ కొనియాడారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహలకు యువజన కాంగ్రెస్ నాయకులు, సీపీఐ నాయకులు పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చీలాపూర్ ప్రాథమిక పాఠశాల మహిళ ఉపాధ్యాయులను యువజన కాంగ్రెస్,సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

సిద్ధిపేట: మహిళల సమానత్వం కోసం, వారి అభ్యున్నతి కోసం ఉద్యమం చేసిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరి కృష్ణ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా సావిత్రిబాయి పూలే మహిళలకు విద్యను సులభతరం చేసేందుకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని అన్నారు. సావిత్రిబాయి పూలే సేవలను గుర్తింపుగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆమె జయంతిని ప్రతి ఏట మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గంప మహేందర్, జిల్లా మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ కార్యదర్శి కలిమోద్దీన్, అంజయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, డీసీసీ ప్రధాన కార్యదర్శి షోబొద్దిన్, పాల్గొన్నారు.

రాయపోల్: భారతదేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3న మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చదువు నిరాకరించిన రోజుల్లో అగ్ర కులాల నుంచి ఎన్నో అవమానాలను ఎదుర్కొని పట్టుదలతో 1848లో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పూణేలో మొదటి ఉచిత పాఠశాల స్థాపించి మహిళలను విద్యావంతులుగా చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని అనాధలు, నిరుపేదలు, ప్లేగు వ్యాధిగ్రస్తులు, మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉత్తమ గురువు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జర్నలిస్ట్ కనక స్వామి, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు కిరణ్, నవీన్, ప్రశాంత్, భాను ప్రసాద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్: సావిత్రబాయి పూలే 194వ జయంతిని గజ్వేల్ అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి బ్యాగరి వేణులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి పూలె ఎంతో శ్రమించారని, తమ విలువైన జీవితాన్ని సమాజం కొసం త్యాగం చేసిన మెట్టమెదటి చదులుతల్లి సావిత్రిబాయి పూలే విగ్రహలు గ్రామ, గ్రామాన నెలకొల్పి బావి తరాలకు సావిత్రిబాయి పూలే చరిత్రను తెలిసేవిధంగా చేయాలన్నారు. ఈ సదస్సులో మండలంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డీబీఎఫ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు దార ఊశి చంద్రం, ఉపాధ్యక్షులుగా నూనె వెంకటేష్, కార్యదర్శిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా నూనె జ్యోతి, కోశాధికారిగా దాసరి రాజలింగంలను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో..బాలుర విద్యా సౌదంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. నిక్కత్ అంజుమ్ మాట్లాడారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరినీ కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. గణపతి రావు, ఐ. క్యు.ఎ.సి. కోఆర్డినేటర్ వెంకటేష్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ డా. వై రామచంద్రం, డా. మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల..స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ నందు మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ సుజాత మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమలా క్రిస్టియాన, డాక్టర్ శ్రీలత, ఐక్యూఐసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంఎం లక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు.

సింగాటం ప్రాథమిక పాఠశాలలో..గజ్వేల్ మండలం సింగాటం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతోత్సవాన్ని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిల్దే సంతోష్ కుమార్, మాట్లాడారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలు యశోద కృష్ణని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సన్మానించారు.

యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో.. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గజ్వేల్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కార్యదర్శి నాచారం శేఖర్ అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి , హాస్టల్ వార్డెన్స్ లక్ష్మి , స్వప్న గార్లు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా దేశవ్యాప్తంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రంజిత్, కార్తీక్, ప్రవీణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్ రూరల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్‌లో సీబీఎస్ఈ, ఎస్ఎస్సిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి పాఠశాల ప్రిన్సిపల్స్ కాటరాయప్ప, విజయపాల్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సామాజిక సంస్కర్త, మహిళా హక్కులే మానవ హక్కులని, బాలికల విద్య కోసం, మహిళా విముక్తి కోసం పోరాటం చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అన్నారు. ఆధునిక భారత దేశంలో మొదటి మహిళా సావిత్రిబాయి అని, సమాజంలో ఎన్ని అసమానతలు ఎదురైన మడమతింపని మహిళగా గుర్తింపు పొందరన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిందని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు : సావిత్రి బాయి పూలే జయంతి పురస్కరించుకుని శుక్రవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామ స్వామి గౌడ్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే భారత దేశ మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా దేశంలో ఎంతో మందికి చదువు చెప్పడం జరిగిందని చెప్పారు.ఆమె చేసిన సామాజిక సేవ కార్యక్రమాలు వెల కట్టరానిదని, ఆమెను స్ఫూర్తితో విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి సమాజానికి సేవ చేయాలన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేర్యాల : సావిత్రి బాయి పూలే 188వ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు, గొప్ప రచయిత్రి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు, డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగస్తులు గుస్క రాందాస్, పుట్ట యాదయ్య, శ్రీరాం మల్లయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గుస్క వాసంతి, పాల్గొన్నారు.

దౌల్తాబాద్: రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాత్సవ, మల్లేశం పల్లి తాజా మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్లేశం పల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మహిళల పట్ల జరుగుతున్న అనాగరిక, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి సావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషి కొనియాడుతూ ఆమెను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు భాగ్యమ్మ,అమూల్య, మల్లేశం పల్లి గ్రామ మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ నిర్వాహకులు ఎం. మంగతా నాయక్, ఎం.సంపత్, కళాశాల అధ్యాపకులు అమూల్య తదితరులు పాల్గొన్నారు.

తొగుట: చదువుల తల్లి సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్స వంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం అని సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు పాణ్యాల జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిభాయ్ పూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినో త్సవంగా పీఆర్టీయూ తెలంగాణ సంఘం ఎంతో కాలంగా డిమాండ్ చేస్తూ చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు నిర్వ హిస్తుందన్నారు. నూతన ప్రభుత్వం సావిత్రి భాయ్ పూలే విద్యారంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహి ళా విద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసిందన్నారు.

తొగుట చందాపూర్ లో..తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడో తారీఖున మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా ఉపాధ్యాయురాలును సన్మానించారు. ప్రాథమికో న్నత పాఠశాల చందాపూర్‌లో మహిళా ఉపాధ్యాయులు అరుణశ్రీ, గంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

గుడికందులో ఉన్నత పాఠశాలలో..మండలంలోని గుడికందులలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా గుడికందులో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అభ్యుదయ భావాలతో ఆనాటి సమాజంలో ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా, సమసమాజ స్థాపన కొరకు అట్టడుగున ఉన్న పీడిత వర్గాలకు చదువుల తల్లిగా అవతారం ఎత్తిందన్నారు. జ్ఞానసుధలు నింపిన సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు పి.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు ఎస్. నాగి రెడ్డి, కనక రాములు, పాల్గొన్నారు.

జగదేవపూర్: అవమానాలను ఎదుర్కొని అక్షరమే ఆయుధంగా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించి దేశంలో విద్యా విధాతగా తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన ఘనత చరిత్ర సావిత్రీబాయి పూలేదని కేబీ పౌండేషన్ చైర్మెన్, పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడిచి విద్యను నేర్చుకుందని వివరించారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొని మహిళలకు విద్యను అందించారని తెలిపారు. సత్యశోధక్ సంస్థను, మహిళ మండల్ ఏర్పాటు చేసి రెండు వేల మందికి విద్యను అందించారని, అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనసూయ, గోపికళ, ఉపాద్యాయులు సత్తయ్య, మీరాబాయి, భాస్కర్, అనిల్, నాగరాజు, రాజిరెడ్డి, జర్నలిస్టు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కోహెడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయిపూలే 194వ జయంతి వేడుకలను మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్త్రీల విద్యకు కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సమానత్వము సాధికారతకు జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావురాలన్నారు. దేశం అసమానతల కారణంగా వెనకబాటుకు గురైందని గుర్తించి కులవ్యవస్థ నిర్మూలనకు పాటుపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, మాజీ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మంద మల్లేశం, సామాజిక కార్యకర్త వలస సుభాష్, వేల్పుల శంకర్, పాల్గొన్నారు.

హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత మాట్లాడుతూ సావిత్రిబాయి చేసిన సేవలను గుర్తు చేస్తూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అనిత రెడ్డి , కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లి విరియాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

నవతెలంగాణ-మెదక్



అభివృద్ధి సంక్షేమంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. 2025 ఉద్యోగులందరికీ, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు జిల్లా ప్రజలందరికీ సుఖశాంతులు వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, రెడ్డి అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, సంబంధిత కలెక్టరేట్ సూపరింటెండెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలనే కాంక్ష అభినందనీయమన్నారు. నోట్ పుస్తకాలు పెన్నులు అందించిన అధికారులను అభినందించారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీటవేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం పలు జిల్లాలకు చెందిన మత్స్యకార సహకార సంఘం చైర్మన్లు, సభ్యులు,నాయకులు నీలం మధును చిట్కుల్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సమస్యలకు సానుకూలంగా స్పందించిన నీలం మధు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని త్వరలో సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల 10 న వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం పానగల్ మండలం రాయిని పల్లి గ్రామంలో పండగ సాయన్న విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని వాకిటి ఆంజనేయులు ఆధ్వర్యంలో పండుగసాయన్న విగ్రహ కమిటీ సభ్యులు నీలం మధును ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా చైర్మన్లు నీల రాజు, పెద్దపల్లి జిల్లా చైర్మన్ కోలిపాక నరసయ్య, ములుగు జిల్లా చైర్మన్ సాధు రఘు, భువనగిరి జిల్లా చైర్మన్ పాశం సంజయ్ బాబు, కరీంనగర్ జిల్లా చైర్మన్ బుస్స మల్లేశం, జోగులాంబ జిల్లా చైర్మన్ టి గోపాల్, జోగులాంబ జిల్లా వైస్ చైర్మన్ మద్దులేటి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి















నవతెలంగాణ-టేక్మాల్

ఈ సమాజానికి మహిళలకు మొదట చదువు చెప్పింది చదువుల తల్లి సావిత్రిబాయి అని ఆదర్శ యువజన కార్యదర్శి ఎర్రన్న శేష అన్నారు. చాతుర్వర్ణ సిద్ధాంతాన్ని అమలు పరుస్తున్న ఆ రోజులలో మూఢనమ్మకాల ఉచ్చులో మగ్గిపోతున్న ప్రజలను, మహిళలను గుర్తించి స్త్రీలు విద్య ద్వారానే చాతుర్వాన సిద్ధాంత దుర్మార్గాలను, పసిగడతారనే ఉద్దేశంతో, సావిత్రిబాయి పూలే స్త్రీలకు విద్య నేర్పడం కోసం తన భర్తతో కలిసి దళిత వాడలో విద్యను బోధించారన్నారు. ఇది పసిగట్టిన ఆదిపత్యంతో ఈమెపై పేడ నీళ్లు చల్లి అపవిత్రం చేసేవారు. అది ముందుగానే గమనించిన సావిత్రిబాయి తన సంచిలో మరోజత బట్టలను వేసుకుని పేడ నీళ్ల బట్టలను మార్చుకొని చదువు చెప్పి తిరిగి ఇంటికి వచ్చేదని గుర్తు చేశారు. ఈ సమాజానికి మొదట విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి అని అన్నారు. ప్రధాన కార్యదర్శి శ్రావణ్, సభ్యులు నాగరత్నం, శివ, పవన్, అనుక్, రాజేష్ దుర్గేష్, కృష్ణ పాల్గొని విజయవంతం చేశారు.

బొడ్మట్ పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి సుజాత మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త కవి రచయిత్రి అన్నారు. మహిళా సమాజం కోసం అహర్నిశలు కృషి చేసిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే చిన్నతనం నుంచి ఎన్నో అవమానాలు తలవంపులు ఎదుర్కొని మహిళలు మగవారితో సమానంగా చదువు నేర్చుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగారన్నారు. మహిళలందరం విద్యా, వైద్యం రాజకీయ రంగంలో ఉన్నామంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు. విద్యార్థులు ఆటలు, నాటకాలతో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం సావిత్రి బాయి పూలే పుట్టినరోజు సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శాలువ, పూల దండతో ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోటంగారి యాదమ్మ, ఇంచార్జ్ హెచ్ఎం స్వప్న, గ్రామ పెద్దలు అంజయ్య ,రవి శంకర్, ఉపాధ్యాయులు కృష్ణ, అశోక్, దశరథ్, లత, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ గ్రామ గుడ్ షెఫర్డ్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వందనా జ్యోతి ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే సేవలను, చేసిన పోరాటాలను కొనియాడారు. విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి సాధ్యమన్నారు. సమాజంలో స్త్రీలందరూ చదువుకోవాలని చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా కాకుండా ఎక్కువ ర్యాంకులు తెచ్చుకునేది కూడా బాలికలదే పై చేయి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో సావిత్రి భాయికి మహిళా ఉపాధ్యాయురాళ్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మనీల, కవిత, రాణెమ్మ, విమల, శ్యామల, స్వప్న, భవాని, దీప మహిళా టీచర్లు కంప్యూటర్ ఆపరేటర్ స్టీవెన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత, సంతోషిమాత, అమరేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఎంఈఓ నీరజ ను ఉపాధ్యాయులు చల్ల లక్ష్మణ్, వెంకటేశం, మనోహర్ రావులు ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేగుంట ఎంఈఓ నీరజ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ కూడా ముందుకు వెళ్లాలని, అన్ని రంగాలలో విజయం సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రాధ, రమా, రమాదేవి, భవాని, శ్రీవాణి, శారద, రేఖ, ఉమామహేశ్వరి, ఉమాదేవి, శృతి, కవిత, మౌనికా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్



మున్సిపాలిటీ పరిధి లోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని, మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా దినోత్సవంగా నిర్వహించుకోవడం వల్ల నిజమైన నివాళులు అర్పించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ నాగరాజు యాదవ్, జైపాల్ రాథోడ్,గడ్డమీద మంజు బేకరి నాగరాజు గౌడ్, గడ్డం ప్రశాంత్ కుమార్, హరిహర ప్రింటింగ్ ప్రెస్ మచ్చ యాదగిరి, జీడిపల్లి బాలయ్యతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళల చదువుల కోసం సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారన్నారు. జూనియర్ సహాయకులు వినయ్ రెడ్డి, నర్సింలు, బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు చంద్రహాస్, అరిఫ్ హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

స్త్రీ విద్య కోసం సావిత్రి బాయి పూలే చేసిన కృషి మరువలేనిదని ఎంఈఓ మురళీమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. చదువు కోవడానికి ఆడ, మగ, కులం, మతం అడ్డు రావద్దని పోరాడిన గొప్ప మహిళ అని కొనియాడారు. అజ్ఞానం దూరం చేయడానికి ఆయుధం చదువేనన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, పాటలు, ఉపన్యాసాలు అలరించాయి. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట : తొలి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చండి ఉన్నత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పులే గతంలో సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన విధానాలు, అగ్ర వర్ణాలను కాదని మొదటి పాఠశాల ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన విధానాన్ని గుర్తు చేశారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మహిళలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.పాఠశాల ఎచ్ఎం సురేందర్, ఉపాధ్యాయులు దయానంద్ రెడ్డి, అరుణ, సంతోష్ కుమార్, గౌరీ శంకర శర్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పుష్ప, నారాయణరావు, జీవరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సర్వే 92 శాతం పూర్తి



నవతెలంగాణ-నార్సింగి : ఇందిరమ్మ ఇండ్ల సర్వే శుక్రవారం నాటికి 92 శాతం పూర్తి అయ్యిందని, మిగతా 8 శాతం శనివారం నాటికి పూర్తి చేస్తామని ఎంపిడిఓ ఆనంద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వచ్చిన 4281 దరఖాస్తులలో 3829 సర్వే పూర్తి చేశామని, భీం రావు పల్లి, పెద్ద తాండా, శంఖాపూర్ తాండాలో సర్వే వంద శాతం పూర్తి అయ్యిందన్నారు. మండల కేంద్రంలో 85 శాతం, మిగతా గ్రామ పంచాయితీలలో 95 శాతం పైనే సర్వే జరిగిందన్నారు. వలస వెళ్లిన, అందుబాటులో లేని, సర్వే కొరకు అవసరమైన సరైన ధ్రువపత్రాలు సమర్పించని 70 అర్జీలను హోల్డ్ లో ఉంచామని తెలిపారు. వలస వెళ్లిన, అందుబాటులో లేని వారితో ఫోన్‌లో సంప్రదింపులు జరుపుతున్నామని, వారు వస్తే వారి వివరాలను నమోదు చేస్తామని, సరైన ధృవ పత్రాలు సమర్పించని వారు పత్రాలు అందజేసిన అనంతరం వారి వివరాలను కూడా నమోదు చేస్తామన్నారు. మండల కేంద్రంలో 4 టీమ్‌లు, ఇతర గ్రామ పంచాయితీలలో ఒక్కో టీమ్‌లు సర్వే నిర్వహిస్తున్నాయని ఎంపిడిఓ ఆనంద్ పేర్కొన్నారు.